

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

ఆదివారం 20 ఏప్రిల్ 2025 పేజీలు 8


## అనంతుని భూములపై



# భూ బకాసురుల కన్ను....?

✦ దేవాలయంకు దాతలు ఇచ్చిన భూమి కబ్జా..?

✦ 200 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన దేవాలయం...

✦ కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం...

✦ సాక్షాత్తు అనంతపద్మ నాభుడు నడియాడిన పుణ్య క్షేత్ర ప్రదేశం....

✦ పచ్చని ప్రకృతిలో కొండపై కొలువైన అనంతపద్మనాభ స్వామి...

✦ ఈ దేవాలయం ఇప్పుడు కనుమరుగయ్యే ప్రమాదం...





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19):**

ఆలయ చరిత్రను ఆనవాళ్లను కాలగర్భంలో కలిపేందుకే కంకణం కట్టుకున్న కొందరు అక్రమ భూ భకాసురులు పోలీసుల అండదండలతో యదేచ్ఛగా ఆలయ పరిసరాలలో అక్రమ నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. ఇటీవల వచ్చిన ధరణిని ఆసరాగా చేసుకొని అక్రమంగా భూమికి సంబంధించిన రికార్డులను తారుమారు చేసి తమకు అనుకూలంగ రికార్డులను సృష్టించి, ఆ పై కొనుగోలు చేసి ఇప్పుడు ఏకంగా దేవాలయంతో పాటు స్వామివారి పరిసరాలకే ఎసరు పెట్టారు. ఏకంగా ఎత్తయిన కంచేలు వేసి, డబ్బు

మిగతా 3లో

## భూభారతి చట్టంతో

# రైతులకు మేలు....

- ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి
- భూభారతితో అధికార కేంద్రీకరణ.
- జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి
- భూభారతి చట్టం రైతుకు చుట్టం
- ఎమ్మెల్యే కాలె యాదయ్య

**చేవెళ్ల, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19) :**

భూ భారతి చట్టంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని పద్మావతి కన్వెన్షన్లో భూభారతి చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి,ఎమ్మెల్యే కాలె యాదయ్యలతో ప్రభుత్వ చిప్ విప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ.... ధరణి కష్టాలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా భూభారతి చట్టం- 2025 తీసుకువచ్చిందన్నారు. ధరణితో రైతులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. భూభారతి చట్టం తో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లో 90శాతం రెవెన్యూ సమస్యలు పరిష్కరమవుతాయన్నారు. భూవివాదాలకు తావులేకుండా రిజిస్ట్రేషన్కు సర్వే, మ్యాప్లతయారు చేసి హక్కులను పకడ్బందీగా అమలు పర్చేందుకు




మిగతా 3లో

## భూసమస్యలు శాశ్వత పరిష్కారమే

# ప్రభుత్వ ధ్యేయం

◆ భూభారతి చట్టంతో వేగంగా సమస్యలు పరిష్కారం

◆ సాదా బైనామాల పరిష్కారానికి త్వరలో మార్గదర్శకాలు

◆ ఆధార్ తరహాలో భూధార్ నంబర్

◆ భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఉండవు

◆ కలెక్టర్ గౌతం




మిగతా 3లో

# కంకరతో సరి పెట్టుకోవాలా ?

◆ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం... అధికారులు అలసట

◆ నెల రోజుల నుంచి కంకరతో నరకయాతన

◆ త్వరగా పనులు చేపట్టాలని కోరుతున్న శ్రీరామ కాలనీ ప్రజలు





**జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19):**

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం శ్రీరామ కాలనీ ప్రజలకు శాపంగామారుతుంది. కాలనీలో బీటీ రోడ్డు కోసం ప్రధాన రహదారికి ఇరువైపులా రోడ్డును తవ్వి కంకరవేసి వదిలేశారు. దీంతో కాలనీ ప్రజలు ప్రయాణం చేయాలంటే నరకయాతన పడవలసిన పరిస్థితి ఏర్పడింది. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ ప్రధాన రహదారిలో 50 లక్షల వ్యయంతో సిసి, బిటి రోడ్డు వేయవలసి ఉంది. అందులో భాగంగా కాంట్రాక్టర్

మిగతా 3లో

# రైతులకు న్యాయం చేసేందుకు భూ భారతి చట్టం...

**- ధరణి స్థానంలో భూభారతి కొత్త భూమి హక్కులు రికార్డు - భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచల అప్పీలు వ్యవస్థ - అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**



బంటారం,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొత్త చట్టం భూ భారతి చట్టం ధరణి స్థానంలో కొత్త భూమి హక్కులు రికార్డు తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు.బంటారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద శనివారం భూభారతి చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, వికారాబాద్ ఆర్డీవో వాసుచంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భూభారతి లోని కీలక అంశాలను పరిష్కరించడానికి భూభారతి పోర్టల్ పనిచేస్తుందని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచల అప్పీల్ వ్యవస్థ, భూదార్ కార్డుల జారీ,ఇంటి స్థలాలకు,ఉపాధి, వ్యవసాయ తదితర భూములకు హక్కుల రికార్డు రైతులకు ఉచిత న్యాయ సహాయం రెవిన్యూ రికార్డుల నిర్వహణ మోసపూరిత హక్కుల రికార్డులు మార్చి ఎవరైనా ప్రభుత్వ భూదాన్, అసైన్, ఎండోమెంట్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం భూభారతి చట్టానికి ఉంటుందని ఆయన అన్నారు. రిజిస్ట్రేషన్,మ్యూట్రేషన్ పై అభ్యంతరాలు ఉంటే రెవిన్యూ డివిజనల్ అధికారికి ఆపై జిల్లా కలెక్టర్కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. భూభారతి హక్కుల రికార్డులు పూర్తి పారదర్శకంగా అందరికీ అందుబాటులో ఉంటాయి అని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన తేదీ నుండి రెవిన్యూ డివిజనల్ అధికారులు పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై నోటీసులు జారీ చేసి విచారణ చేస్తారు భూభారతి చట్టంపై ఇంకేమైనా అభ్యంతరాలు అనుమానాలు ఉంటే తహసిల్దార్ ను కలిసి నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, తాసిల్దార్ విజయ్ కుమార్,వ్యవసాయ అధికారి శ్రావ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి సంతోషా రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోచారం వెంకటేశం, రొంపల్లి మాజీ సర్పంచ్ రాధాకృష్ణ గౌడ్, జనగాం ప్రభాకర్ యాదవ్, ఏఎంసీ డైరెక్టర్లు, వివిధ గ్రామాల రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం : ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి








తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఏప్రిల్ 19) : కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే రంగారెడ్డి అన్నారు.శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కోహెడ ప్రభుత్వ పాఠశాలలో క్యాబ్ ఫర్ ఫౌండేషన్ చైర్మన్ కందాల కుశాల్ రెడ్డి, కందాల గోవర్ధన్ రెడ్డి సహకారంతో నాలుగు లక్షల 50 వేల రూపాయలతో నిర్మించిన కిచెన్ షెడ్, డయాస్ షెడ్ లను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి రాష్ట్రస్థాయిలో మంచి ర్యాంకులు సాధించాలన్నారు.మండల విద్యాశాఖ అధికారులు ఎప్పటికప్పుడు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జగదీశ్వర్,మున్సిపల్ కమీషనర్ కె.అమరేందర్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి బాయి, ఉపాధ్యాయులు రాజు, లక్ష్మణ్, నాయకులు ధనరాజ్ గౌడ్, వంగేటి గోపాల్ రెడ్డి, భూపతిగళ్ళ మహిపాల్, సందీప్ గౌడ్, మున్సిపల్ జవాన్ నాగేష్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

### రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యదర్శి పాలమాకుల జంగయ్య



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19) : ఈనెల 21 22 తేదీల్లో శంషాబాద్ పట్టణంలో జరిగే ఏఐటిసి రాష్ట్రమసభను విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా సీపీఐ కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. శంషాబాద్ లో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర మహాసభల కోసం వివిధ జిల్లాల నుండి ప్రతినిధులు రావడం జరుగుతుందని మొదట శంషాబాద్ బస్టాండ్ నుండి ర్యాలీగా ఎంఎంఆర్ గార్డెన్ వరకు నిర్వహించడం జరుగుతుంది అనంతరం అక్కడ ఏర్పాటు చేసి సమావేశంలో కార్మికుల సమస్యలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు అనంతరం హొటల్లో రాష్ట్ర ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దేశంలోని జార?ండ్ ఒరిస్సా ఛత్తీస్గడ్ బెంగాల్ యూపీ మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాల నుండి వలస కార్మికులను హైదరాబాదు చుట్టూ నిర్మాణం అవుతున్న కంపెనీలకు తీసుకొచ్చి వారికి తక్కువ వేతనాలు ఇచ్చి 10 నుండి 14 గంటలు వారితో పని చేయించడం బాధాకరమని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. వలస కార్మికుల సమస్యలపై రాబోయే కాలంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సును నిర్వహించి భవిష్యత్తులో వారి సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా పోరాడుతామని ఆయన తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల కోసం ఏర్పడిన సంక్షేమ బోర్డు వీరి అభివృద్ధి కోసం పనిచేయడం లేదని బోర్డులో అనేక అవకతవకల వల్ల సంక్షేమ నిధులు ఉన్నప్పటికీ వీరి కోసం ఆ7 నిధులు ఖర్చు చేయడం లేదని ఆయన విమర్శించారు అసలు ఆ సంక్షేమ బోర్డు ఉన్నట్టు కూడా సగం మంది భవన నిర్మాణ కార్మికులకు తెలియదని ఆయన ఆవేదన చెందారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కన్య గారి నరసింహారెడ్డి రాష్ట్ర సమితి సభ్యుడు నర్రగిరి తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ సెక్రటేరియట్ కాలనీ వీధులలో ప్రజాభిప్రాయ సేకరణ



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 18)ః మణికొండ మున్సిపల్లోని బిఆర్ఎస్ పార్టీ ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు గుడ్మార్నింగ్ మణికొండ పేరిట కాలనీలు సందర్శించి స్థాణికులను సమస్యలను అడుగుతూ వాటి పరిష్కారం దిశగా ముందుకు సాగుతున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా బిఆర్ఎస్మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ నాయకులతో కలిసి మున్సిపల్లోని సెక్రటేరియట్ కాలనీతో పాటు పలు కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ జలమండలి మంచినీటి సరఫరా కేంద్రం నుండి రాక పోకలకు ఉపయోగించే ట్రక్ డ్రైవర్లు నిర్లక్ష్య దొరణితో వాహనాలను ఇష్టానుసారంగా అతివేగంగా నడుపుతున్నారని అట్టి సమయంలో దుర్ఘటనలు జరిగే అవకాశం ఎంతైనా ఉందని స్థానికులు తెలిపారు. వీధి దిపాలు పగలు వెలుగుతూ రాత్రి పూట అవసరం ఉన్న చోట వెలగడం లేదని విద్యుత్ అనవసరంగా వృదా అవుతుందని అన్నారు. పుప్పాలగూడ పైప్లైన్ రోడ్డు వీధి చివర బార్, వైన్స్, హోటల్ కారణంగా ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంబగళ్ల ధన్రాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్రావు, బుద్దొలు బాబు, మాల్యాద్రి నాయుడు, బిట్లుగు రాజు, ఉపేందర్నాద్రెడ్డి, సంఘం శ్రీకాంత్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, శ్రీనివాస్చారి, చెరుకూరి బాలాజీ, దేవేందర్, యాలల కిరణ్, తిరుపతి, దిలిప్ తదితరులు పాల్గొన్నారు.

# వీరన్న పేట్లో కేంద్రప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్క రికి తెలియచేయాలి

**- అంతోధయ పథకం కింద రేషన్ బియ్యం పంపిణీ పూర్తిగా కేంద్రం నిధులే**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డ**





జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఏప్రిల్ 20): మండల పరిధిలోని వీరన్న పెట్ లో శనివారం నాడు గావ్ చలో బస్తి చలో కార్యక్రమం బిజెపి మండల అధ్యక్షుడు ఎది ర గడ్డమిదీ రాజు ఆధ్వర్యములో జరిగింది.%ఱ% ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి, రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు మచ్చ సుధాకర్ రావు పాల్గొన్నారు. మొదటగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. అలాగే ఆ గ్రామంలో నీ గంగమ్మ తల్లి దేవాలయాన్ని శుభ్ర పర చి పూజలు నిర్వహించారు. విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ షాపు లో ఇచ్చే ఉచిత బియ్యం కేంద్రప్రభుత్వం ప్రతి ఒక్క రీ కి 5. కిలోల బియ్యం పంపిణీ చేస్తుందని ఆయన అన్నారు. అంతోదయ కార్డుదారులకు 35. కిలోల బియ్యం పంపిణీ ఇస్తుందని ఆయన తెలిపారు. అనంతరం మచ్చ సుధాకర్ రావు మాట్లాడుతూ కేంద్రం ఇచ్చే ఉచిత బియ్యం ను మేమే ఇస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ ము చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలంటే నరేంద్రమోడీ గారి సంక్షేమ పథకాల ను గడపగడపకు తిసుకపోవలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చేగు సుధాకర్, అప్ప, రంగన్న గౌడ్, బాల్ రెడ్డి, పర్గి శివకుమార్, భుతు అధ్యక్షుడు పుట్ట పటి రమేశ్, బాల్ రాజు, కావాలి మల్లేష్, ప్రభు, గొల్ల రాజు, రాము, రవీందర్ రెడ్డి, నరేష్, రామచంద్రయ్య, భీం రాజు,రమేషు, శ్రీను, శివ, వినోద్, మహేందర్, సంజయ్. తదితరులు పాల్గొన్నారు.

## అనంతుని భూములపై
# భూ బకాసురుల కన్ను....?

(మొదటి పేజీ తరువాయి..)

పలుకుబడితో దౌర్జన్యంగా పెద్ద హిటాచి పెట్టి కొండను తొలుస్తూ తమ స్వాధీనం చేసుకోవడానికి పూనుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత 50 సంవత్సరాలుగా లేనటువంటి అక్రమ నిర్మాణాలు ఇటీవల అక్కడ ఏర్పాటు కావడం భక్తులను ఆ చుట్టుపక్కల గ్రామాల వారిని ఒక్కింత ఆశ్చర్యానికి ఆందోళనకు గురిచేసింది. ఇది ఇలా ఉంటే భూ సంబంధిత వ్యవహారాలలో కలుగ చేసుకోవద్దని ఒకపక్క న్యాయస్థానాలు పోలీసులను వారించిన వారు పట్టించుకోకుండా వాటిని పెడచెవిన పెట్టి మొమిన్ పేట్ పోలీసులు వత్తాసు పలకడంతో పాటు వారే స్వయంగా దగ్గర ఉండి కంచె నిర్మాణాలకు సహకరించడం పట్ల ఒక్కింత అనంత పద్మనాభ స్వామి భక్తులను ఆందోళన గురిచేస్తుంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సినీ పరిశ్రమలో పేరు పొందిన ఓ నిర్మాత అల్లుడు వికారాబాద్ జిల్లా కేంద్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఆయాచోట్ల రియల్ ఎస్టేట్ వ్యాపారం కు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలోనే మొమిన్ పేట్ మండలానికి చెందిన కొంతమంది స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి భూముల కొనుగోలుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు అనంత పద్మనాభ స్వామి దేవాలయ భూమికి ఎసరుపెట్టినట్లుగా భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**స్వామి ఆలయ చరిత్ర పరిశీలించినట్లయితే......**

వికారాబాద్ జిల్లా మొమిన్ పేట మండలం మొరంగపల్లి , మొమిన్ పేట గ్రామ శివారులో ఉన్న అనంతపద్మనాభ చిత్ర కళామందిరం గుట్టపై ఆనంతపద్మనాభ స్వామి దేవాలయం ఉంది. ఈ ఆలయం లో దాదాపు 80 సంవత్సరాల కిందట మొరంగపల్లి గ్రామానికి చెందిన మద్ది నారాయణరెడ్డి అనునిత్యం అనంత పద్మనాభ స్వామికి పూజలు చేస్తూ సేవలందించారు. అతని మరణాంతరం ఆయన వారసులు ప్రత్యేక పర్వదినాలలో ఆ స్వామివారికి ఆనవాయితీగా పూజలు అందిస్తూ వచ్చారు. వారు గత కొంతకాలంగా కొన్ని పరిస్థితుల దృష్ట్యా హైదరాబాదు, విదేశాలలో స్థిరపడటంతో ఆ చుట్టుపక్కల గ్రామాల భక్తులు స్వామివారికి కైంకర్యాలు చేస్తూ వస్తున్నారు.ఆ దేవాలయానికి గతంలో రైతులు కొందరు స్వామి వారిపై ఉన్న భక్తితో సుమారుగా 1.34 గుంటల భూమిని కేటాయించారు. రోజురోజుకు స్వామివారి సేవలో భక్తులు పెరగడంతో ఆ స్థలం తో పాటు స్వామివారికి మరింత స్థలం కావాలని సుమారుగా 5 ఎకరాల వరకు ఆ చుట్టుపక్కల కొండ పరిసరాలను కేటాయించాలని పలుమార్లు మొమిన్ పేట మండల తాసిల్దార్ , వికారాబాద్ ఆర్డీవో కు భక్తులు వినతి పత్రాలను అందజేశారు. ఈ నేపథ్యంలో అప్పటి తాసిల్దార్ భూమిని కేటాయిస్తూ ఆర్డీఓకు. జిల్లా కలెక్టర్ కు నివేదికలను సైతం తయారు చేసి పంపించారు. ఈ మధ్యకాలంలో భూముల విలువలు పెరగడంతో కొండ ప్రాంతమంతా మంచి వాతావరణం ఉండటంతో భూ బకాసురులకన్ను ఆ దేవాలయం ప్రాంగణం పై పడింది.ఎలాగైనా ఆ భూమిని కాజేయాలని కుట్రపూరితంగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు.

**ప్రతి సంవత్సరం రెండు సార్లు జాతర ఉత్సవాలు.....**

ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన అనంతపద్మనాభ స్వామిని ఈ ప్రాంత ప్రజలు భక్తిశ్రద్ధలతో కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా కొలుస్తున్నారు. స్వామివారు ఎలా కొలువయ్యారంటే.... అనంతపద్మనాభ స్వామి మహారాష్ట్ర మీదుగా మర్పల్లి మండలం కల్కోడ మీదుగా ఈ ప్రదేశానికి వచ్చారని, ఇక్కడి నుంచి వికారాబాద్ లోని అనంతగిరి కొండలకు వెళ్లారని ఇక్కడి ప్రాంత ప్రజలు అత్యంత విశ్వాసంతో, భక్తితో చెబుతుంటారు. చుట్టు ఉన్న గ్రామస్తులు, ఆలయ నిర్వాహకులు తమకు తోచినంత ఆర్థిక సహాయం చేస్తూ చందాలు వేసుకుంటూ దేవాలయం నిర్మించి నిత్యం పూజలు చేస్తున్నారు. అనంతగిరిలో ఏ విధంగా అయితే కార్తీక, ఆషాఢ మాసంలో పూజలు నిర్వహించి జాతర చేస్తారో అదే విధంగా ఇక్కడ జాతర ఉత్సవాలు నిర్వహిస్తారు. ప్రత్యేక పర్వదినాలలో సైతం అనునిత్యం అన్నదాన కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నారు. ఆలయం సమీపంలో పురాణకాలం నాటి ఆనవాళ్లు, కట్టడాలు అనంతపద్మనాభ స్వామి నడిచిన కాలి ముద్రలు సైతం కన్పిస్తాయి. ఆలయం వద్ద ఉన్న రెండు పుష్కరిణిలలో నిరంతరం నీరు ఉంటుంది. మండుటెండలో సైతం ఇక్కడ పుష్కరిణిలో నీరు ఉంటుందని భక్తులు తెలుపుతున్నారు.



**ఆలయానికి భూమి ఎలా వచ్చిందంటే.....**

సర్వేనెంబర్ 409లో మొత్తం 12.34 ఎకరాల భూమి ఏడు మంది మధ్యలో ఉండగా అందులో ఓ వ్యక్తి 1:34 గుంటల భూమిని దేవాలయం కోసం స్వామి వారిపై ఉన్న భక్తితో స్వచ్ఛందంగా విడిచి పెట్టారు. అందుకు సంబంధించిన భూమి బూచనపల్లి చిన్న బాల్ రెడ్డికి చెందినదిగా రెవిన్యూ రికార్డులు తెలియపరుస్తున్నాయి.అయితే ఆ భూమిని ఎవరో కావాలని ఇతరుల పేరుపై అక్రమంగా రికార్డులు సృష్టించి అమ్మకానికి పెట్టారు. అలా ఆ భూమి ముగ్గురు పట్టాదారులకు చేతులు మారిన ఎవరూ దేవాలయం వద్దకు రాలేదు.సినీ నిర్మాత అల్లుడు కొనుగోలు చేసి ప్రస్తుతం దౌర్జన్యం చేస్తున్నాడు. పూర్తిగా దేవాలయం పక్క నుంచే కంచెలను వేసి దేవాలయం కోసం కట్టిన సత్రాలు, నవగ్రహాల వైపు ఎవరూవెళ్లనివ్వడం లేదు. ఆ భూమి దేవాలయానికి చెందినదని గ్రామస్తులు చుట్టు పక్కల వారు చెబుతున్న వినిపించుకోక పోవడంతో భక్తులు, గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల చరిత్ర కలిగిన దేవాలయాన్ని కబ్జా చేస్తున్నారని, పాలకులు ,అధికారులు చర్యలు తీసుకుని భూమిని అక్రమంగా రికార్డులు సృష్టించిన దానిపై పూర్తిస్థాయిలో విచారణ చేసి దేవాలయానికి న్యాయం జరిగే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ను చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తులు కోరుతున్నారు.

# భూసమస్యలు శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/షామీర్ పేట,మేజర్ న్యూస్ (ఏప్రిల్,19):**

ప్రభుత్వం ప్రజలు అనేక ఏళ్లుగా ఎదుర్కొంటున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ధ్యేయంగా పెట్టుకుని భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ అన్నారు. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామంలో గల సూపర్ సంగీత్ ఫంక్షన్ హాలులో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా,అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి, ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి ల తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ గౌతం మాట్లాడుతూ, "ఈ చట్టం ప్రజల హక్కుల రక్షణకు తోడ్పడుతుంది. గతంలో ధరణి వ్యవస్థలో రెవెన్యూ అధికారులకు పూర్తి హక్కులేమీ లేకపోవడం వల్ల ఎన్నో సమస్యలు కోర్టుల్లో చిక్కుకుని పరిష్కారానికి నోచుకోలేదు. భూభారతిలో తహసీల్దార్ స్థాయిలోనే సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకున్నాం. పేర్ల మార్పులు, భూముల సర్వేలు, మ్యూటేషన్లు, విక్రయాలు... అన్నీ తాజా ప్రక్రియలతో వేగంగా, పారదర్శకంగా పూర్తవుతాయి" అని వివరించారు.అలాగే, ప్రతి భూమికి శాటిలైట్ ఆధారంగా హద్దులు నిర్దేశించి 'భూధార్' నంబర్ కేటాయిస్తామని, ఇది భూమికి ప్రత్యేకమైన గుర్తింపుగా పనిచేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో భూ పరస్పర సమస్యలకు ఇది దిక్సూచి అవుతుందన్నారు. "ప్రజలు ఈ చట్టంపై అవగాహన కలిగి, గ్రామస్థాయిలో మరిన్ని మందికి వివరించే బాధ్యత తీసుకోవాలి" అని పిలుపునిచ్చారు. ఇక భూముల మ్యాపింగ్ తప్పనిసరి చేయనున్నట్టు, అధిక సంఖ్యలో సర్వేయర్ల నియామకానికి చర్యలు ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు.ఇక భూముల మ్యూటేషన్ దరఖాస్తులు నిర్ణీత గడువులోపే పరిష్కారమవుతాయని, మిగిలిన సాదా బైనామా అంశాలకు ప్రత్యేక మార్గదర్శకాలు త్వరలో ప్రకటించనున్నట్టు తెలిపారు.అభివృద్ధికి ఇది ప్రాతిపదిక అవుతుంది. 1989 ఆర్ఓఆర్ చట్టంలోని అంశాలు కొంతవరకూ ఇందులో ఉన్నాయి. కానీ ఇందులో రెవెన్యూ అధికారులకు మరింత అధికారాలు ఉన్నాయి. గ్రామ పరిపాలనాధికారుల నియామకం ద్వారా తహసీల్దార్లకు సహకారం లభిస్తోంది" అని వివరించారు.ఈ అవగాహన సదస్సులో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, తహసీల్దార్ వెంకట నరసింహారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, షామీర్‌పేట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్, మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గోనె మహేందర్ రెడ్డి, వంగా లక్ష్మారెడ్డి, బండి జగన్నాథం, గుర్రం బస్వారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, గ్రామ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం తో రైతులకు మేలు....

(మొదటి పేజీ తరువాయి..)

**భూభారతితో అధికార కేంద్రీకరణ: జిల్లా కలెక్టర్**

భూభారతి చట్టంతో అధికార కేంద్రీకరణ, గ్రామ పాలన కిందిస్థాయికి వస్తుందని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. భూభారతి చట్టం-2025 తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లోనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. భూదార్ కార్డు ద్వారా భూమికి సంబంధించి వివరాలు పొందుపర్చనున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయాలంటే సర్వే, మ్యాప్ తప్పక ఉండాలన్నారు. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేవిధంగా భూభారతి చట్టం ఉందన్నారు. తప్పు ఒప్పులుందనవరించే అవకాశం తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లో అప్పీల్ చేసుకోవచ్చన్నారు.

**భూభారతి చట్టం రైతుకు చుట్టం : ఎమ్మెల్యే..**

భూభారతి చట్టం రైతుకు చుట్టమని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ధరణితో ఎంతోమందిరైతులు బాధపడ్డారని, కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టంతో తహసీల్దార్, ఆర్డీవో,కలెక్టర్ కార్యాలయాల్లో రెవెన్యూ సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. డా.బీ ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చేపట్టిన భూభారతి చారిత్రక చట్టమన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ,తహసీల్దార్ కృష్ణయ్య, గ్రంథాలయ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు పెంటయ్యగౌడ్, సురేందర్‌రెడ్డి, సొసైటీ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, నక్క బుచ్చిరెడ్డి, వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, కృష్ణారెడ్డి,జనార్దన్‌రెడ్డి, అగిరెడ్డి, కుమ్మరి చెన్నయ్య, బల్వంత్‌రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు తదితరులు ఉన్నారు.

# కంకరతో సరి పెట్టుకోవాలా ?

(మొదటి పేజీ తరువాయి..)

కాంట్రాక్టర్ సీసీ రోడ్డు వేసి,బీటీ రోడ్డు కోసం రోడ్డుకు ఇరువైపులా గుంతలు తొవ్వి కంకర పరచి వదిలేశారు. ఇంకేముందిఆ దారిలో ప్రయాణం చేయాలంటే నరకం తప్పడం లేదని, ఇక కంకరతోనే సరి పెట్టుకోవాలని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ రహదారిపై ప్రతిరోజు వందలాది వాహనాలు రాక పోకలుసాగిస్తుంటాయి. రోడ్డు పనుల్లో భాగంగా కంకర వేసి, దానిపై తారు వేయకపోవడం తోప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదంటున్నారు. రోడ్డు పనులలో నిర్లక్ష్యం వహిస్తున్నకాంట్రాక్టర్, అధికారులపై స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు శ్రద్ధవహించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని, త్వరగా రోడ్డు పనులను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## కళ్యాణ లక్ష్మితో ప్రతి ఆడబిడ్డకు ఆనందం.....

**శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**

**మొమిన్ పేట,మేజర్ న్యూస్ (ఏప్రిల్19):**





కళ్యాణ లక్ష్మి పథకంతో ప్రతి ఒక్క ఆడబిడ్డలకు ఆనందదాయకమని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మోమిన్ పేట మండల కేంద్రంలో రైతు వేదికలోకళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను 42మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చుతూ ముందుకు వెళ్తున్నామన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత ఒక కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపీడీవో విజయలక్ష్మి, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై.మహేందర్ రెడ్డి, జిల్లా నాయకులు నరోత్తం రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్ , నాయకులు సుభాష్ గౌడ్, మహంత్ స్వామి , వేమారెడ్డి ,సురేష్ ,సురేందర్, మణెయ్య యాదవ్ ,రఘురాం రెడ్డి ,బాబు ,మహేందర్ చారి , మల్లారెడ్డి, నరసింహారెడ్డి, చంద్రన్న, పాల్గొన్నారు.

# అద్దెంకి దయాకర్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి

## -ప్రధాని మోడీని వాడువీడు అనడం మంచి పద్దతి కాదు : మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 19) : ఎమ్మెల్సీ అద్దెంకి దయాకర్ ప్రధాని నరేంద్రమోడీని వాడువీడు అనడం మంచి పద్దతి కాదని, నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం మండిపడ్డారు. శనివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... ఇటీవల ఎమ్మెల్సీ పదవి చేపట్టిన అద్దెంకి దయాకర్‌కు మంత్రి పదవి విస్తారేమోనని ప్రధాని మోడీపై ఇష్టమోచ్చినట్లు మాట్లాడడం మంచిది కాదని, ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని సూచించారు. దళితజాతిని తలదించుకునే పరిస్థితి తీసుకువస్తున్నావని విమర్శించారు. మాట తీరు మార్చుకోకపోతే ప్రజలే తగిన బుద్ది చెప్పుతారన్నారు. భారతదేశం గాంధీ జాగీరా.... రాహుల్‌గాంధీ అధికారం రాకపోవడంతో మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ మతం, కులాల మధ్య చిచ్చు పెట్టి పాలించిందన్నారు. ఎమ్మార్జెన్సీ, నాయకులను జైళ్లలో పెట్టించింది కాంగ్రెస్సే అని గుర్తు చేశారు. ఇతర దేశాలకు సంపదను కట్టబెట్టిందన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి సాధించిందని, దేశ రక్షణ, పేదరిక నిర్మూలన కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. 370అర్టికల్, రామమందిరం, వక్ఫ్ బోర్డు, త్రిబుల్ తలాక్ వంటి చారిత్రత్మకమైన పనులు మోడీతోనే సాధ్యమైందన్నారు. రాజ్యాంగాన్ని అనేక సార్లు మార్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని మండిపడ్డారు. దేశాభివృద్ధి మోడీతోనే సాధ్యమని, అందరూ సమానంగా ఉండాలన్నదే బీజేపీ లక్ష్యమన్నారు. ఈసమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, నాయకులు శర్వలింగం, ఆంజనేయులుగౌడ్, పత్తి సత్యనారాయణ, మాణిక్యరెడ్డి, జయశంకర్, కృష్ణమోహన్, జయసింహరెడ్డి, అభిలాష్, అనంతయ్య, వెంకటేశ్ తదితరులు

### ప్రతి లబ్దిదారునికి రేషన్ బియ్యం

తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్దిదారునికి కేంద్ర ప్రభుత్వం రేషన్ బియ్యం పంపిణీ చేస్తుందని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని దేవునిఎర్రవల్లి వార్డులో కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యంతో మధ్యాహ్న భోజనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వమే సన్నబియ్యం ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటుందని, లబ్దిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న వాటా ఎంత అని ప్రశ్నించారు. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్దిదారునికి కేంద్ర ప్రభుత్వమే రేషన్ బియ్యం అందిస్తుందని, ప్రతి గ్రామంలో బీజేపీ కార్యకర్తలు ప్రచారం చేయాలని సూచించారు.



# నిబంధనల ప్రకారమే ఇందిర మ్మ ఇండ్లనిర్మాణం : ఎంపీడీవో శైలజారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 19): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,గృహనిర్మాణశాఖ మంత్రి ఆదేశాల మేరకు గ్రామాల్లో ఇల్లులేని నిరుపేదలను గుర్తించి వారికి స్వంత స్థలం ఉంటే మంజూరు చేయడం జరిగిందని ఇండ్ల నిర్మాణం నిబంధనల ప్రకారమే, అవకతవకలకు పాల్పడితే క ఠిన చర్యలు తప్పవని ఎంపీడీవో శైలజారెడ్డి తెలిపారు. శనివారం మండల పరిషత్ సమావేశం మందిరంలో పంచాయితి కార్యదర్శులు, ఇందిరమ్మకమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... 44 గజల నుండి 66 గజల వరకు ఉన్న స్థలంలో నిర్మాణం చేపట్టలని అన్నారు. పంచాయితీ కార్యదర్శి వర్క్ ఇన్స్పెక్టర్ మార్క్ అవుట్ ఇచ్చిన తరువాత బేస్మెంట్ స్థాయి వరకు పూర్తి చేసినకా పంచాయితీ కార్యదర్శి ,సిబ్బంది తన లాగిన్లో ఫోటో కాప్చర్ చేసి ఆన్లైన్‌లో అప్లోడ్ చేస్తారు. నిబంధనల ప్రకారమే ఇండ్ల నిర్మించాలని ,ఇండ్ల నిర్మాణం కొరకు లబ్ధిదారునికి మూడు సార్లు నిధులు మంజూరు చేయడం జరుగుతందన్నారు.బేస్మెంట్‌స్థాయి,ఊప్‌లేవల్,స్లాబ్‌వల్ పూర్తయిన వేంటనే వారి ఖాతాల్లోకి డబ్బులు జమ చేయడం జరుగుతంద ని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు రవీందర్‌రెడ్డి, పంచాయితి కార్యదర్శులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కొత్త ప్రశభాకర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

## డీసీపీకి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 19): బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలను పరిగణనలోకి తగిన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రవికాంత్ గౌడ్, రాజేంద్రనగర్ వైఎస్ ప్రెసిడెంట్ దుద్దు ఆకాష్‌లు అన్నారు. ఈ మేరకు శనివారం సైబరాబాద్ డీసీపీ వినీత్‌ను వారు మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఇటివల ఓ కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య పరిరక్షణకు ముప్పుగా ఉంద న్నారు. బిల్డర్లు, పారిశ్రామికవేత్తలు ప్రభుత్వాన్ని కూల్చివేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. అవసరమైతే ఎమ్మెల్యేలను కొనాలని చూస్తున్నట్లు తెలిపారు. ఆ వ్యాఖ్యల నిజానిజాలు, వీడియో, ఆడియో ఆధారాలతో పాటు సందర్భాన్ని పరిశీలించి బిల్డర్లు, పారిశ్రామికవేత్తలు లేదా రాజకీయ నాయకుల ప్రమేయంతో ఏమైన కుట్ర ఉందా అనే అంశంపై సమగ్ర విచారణ చేయాలన్నారు. ప్రజల నమ్మకాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని ప్రభావితం చేసే అంశమన్నారు. అందువల్ల త్వరితగతిన పారదర్శకంగా స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హిందూజ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ శ్రీహరిగౌడ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సౌందర్య రాజన్, కప్పర దుర్గేష్, మందుల సైదులు, శేరిలింగంపల్లి యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాయి కిషోర్ ముదిరాజ్, గణేష్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిరు ధాన్యాలతో పోషకాహార సమస్య దూరం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19) చిరుధాన్యాలతో పోషకాహార సమస్య దూరం అవుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ అనిత సూచించారు. శనివారం ఆమనగల్లు పట్టణంలోని ఉధయ్ నగర్ కాలనిలో నీఅంగన్వాడీ రెండవ కేంద్రం లో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, మహిళలు చిరుధాన్యాలను తీసుకోవాలని సూచించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఐదు సంవత్సరాలు నిండిన చిన్నారులను బడిలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో వైద్యులు మహమూద్, మేరీ, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది,మహిళలు పాల్గొన్నారు.

# అనుమతి రెండంతస్తులకు...కట్టేది నాలుగంతస్తులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19):రంగారెడ్డి జిల్లా, జల్ పల్లి పురపాలిక పరిధి శ్రీరామ కాలనీలో విచ్చలవిడిగా, నిబంధనలకు విరుద్ధంగా కట్టడాలను నిర్మిస్తున్న మున్సిపల్ పురపాలక యంత్రాంగం కళ్ళుండి చూడలేక పోతుంది. అనుమతి ఒకలా తీసుకొని మరోలా నిర్మాణం చేపడుతున్నా... మాకేంటి అన్నట్లు వ్యవహరిస్తుంది. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో విచ్చలవిడిగా బహుళ అంతస్తులు వెలుస్తున్నాయి. అయితే ఈ కట్టడాలు పూర్తిగా నిబంధనలను తుంగలో తొక్కుతూ... అధికారుల చేతులు తడుపుతూ. మూడు సెల్లార్లు ఐదు అంతస్తుల రూపుదిద్దుకుంటున్నాయి. నిర్మాణాలకు ఉండాల్సిన సెట్ బ్యాక్ లేకపోవడం మరో అక్రమమైతే, మరి నాలుగు అంతస్తులకు, సెల్లార్ నిర్మాణాలకు మున్సిపల్ అధికారులు పర్మిషన్ ఎలా ఇచ్చారో అన్నది ప్రశ్నార్ధకంగా మారింది. వీటి నిర్మాణాల పట్ల అనుమతులు ఎలా ఇస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అయితే ఆ కట్టడాలకు, తీసుకున్న అనుమతులకు చేపడుతున్న నిర్మాణాలకు సంబంధమే లేదని తెలుస్తోంది. అంతేకాదు అనుమతి లేని సెల్లార్ తో పాటు, అదనపు ఫ్లోరు,పెంటౌస్ నిర్మాణాల పట్ల పలు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్నచిన్న నిర్మాణాలకు అన్నీ ఉన్న అడ్డంకులు చెప్పే మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు, నిబంధనలకు విరుద్ధంగా 4,5 అంతస్తుల నిర్మాణాలు కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ ఉన్నతాధికారులు స్పందించి, అక్రమ నిర్మాణాలను అరికట్టి ప్రభుత్వ ఖజానాకు గండిపడకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# దాసాంజనేయ దేవాలయానికి విరాళాల వెల్లువ



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 19):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ వినాయక హిల్స్ ఫేసు త్రీ లో గల కొర్ర లక్ష్మీబాయి లక్ష్మణ్ నాయక్ దంపతులు 50,116 రూపాయలు విరాళంగా అందజేశారని వినాయక హిల్స్ ప్రెసిడెంట్ ఎల్. కృష్ణయ్య కురుమ కార్యదర్శి వి సతీష్ రెడ్డి తెలిపారు. అంతకుముందు వారు 25000 ఇవ్వడం జరిగింది. శనివారం25,116 రూపాయలు ఇచ్చారు. వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ పరమశివుని ఆశీస్సులు దాసాంజనేయ స్వామి ఆశీస్సులు ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఆ కమిటీ సభ్యులందరూ అన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు కార్యదర్శి కాలనీవాసులు విరాళం అందజేసిన దంపతులను శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

## వికారాబాద్ జిల్లాలో 17 మంది కానిస్టేబుళ్లకు

# హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి

### ◆ అభినందించిన జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19):**
జిల్లా పోలీస్ శాఖలో సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తున్న 17 మంది పోలీస్ కానిస్టేబుళ్లకు (పిసిలు) హెడ్ కానిస్టేబుళ్లుగా (హెచ్ సి ఎస్) పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి శనివారం తన కార్యాలయంలో నూతనంగా పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి పదోన్నతి పొందిన అధికారులందరినీ పేరుపేరున అభినందించారు. అనంతరం ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ..., పదోన్నతి అనేది కేవలం హోదాలో మార్పు మాత్రమే కాదని, ఇది మరింత పెరిగిన బాధ్యత అని గుర్తుంచుకోవాలని సూచించారు. హెడ్ కానిస్టేబుల్గా విధి నిర్వహణలో మరింత అంకితభావం, క్రమశిక్షణ, నిజాయితీ మరియు వృత్తి నైపుణ్యంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగుతూ, వారి సమస్యల పట్ల మానవతా దృక్పథంతో స్పందించి, చట్ట పరిధిలో వారికి సత్వర న్యాయం అందించేందుకు కృషి చేయాలని ఆయన నూతన హెడ్ కానిస్టేబుళ్లకు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో హెడ్ కానిస్టేబుళ్ల పాత్ర అత్యంత కీలకమని, నిబద్ధతతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని, తద్వారా జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ నియమ నిబంధనలను, చట్టాలను గౌరవిస్తూ, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ, తమ పరిధిలోని జూనియర్ సిబ్బందికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లు తమ నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ, వారికి ఎస్పీ నారాయణ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లు తమకు లభించిన గుర్తింపు పట్ల ఆనందం వ్యక్తం చేసి, జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, మరింత ఉత్సాహంతో పనిచేస్తామని వారు పేర్కొన్నారు.

---

## 108 సిబ్బందికి సన్మానం....

### సి పి ఆర్ చేసి పసి ప్రాణాన్ని కాపాడిన 108 సిబ్బందికి గాజీపూర్ గల్లి బాయ్స్ యూత్ సభ్యుల సన్మానం...

**పెద్దేముల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19):**



పెద్దేముల్ మండలం బండమీదిపల్లి గ్రామనికి చెందిన నాగమ్మకు ఈ నెల 13 వ తారీకు అర్ధరాత్రి 12 గంటల సమయంలో పురిటి నొప్పులతో రావడంతో 108 లో తాండూర్ తరలిస్తుండగా మార్గమధ్యలో డెలివరీ కాగా పుట్టిన పసిబాలుడికి ఎటువంటి చలనం లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఆవేదన చెందగా 108 సిబ్బంది ఈఎంటి నర్సింలు సిపిఆర్ చేసి ప్రాణాన్ని నిలబెట్టాడు ,తర్వాత తల్లిబిడ్డలను క్షేమంగా ఆసుపత్రిలో అడ్మిట్ చెయ్యడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గాజీపూర్ గ్రామానికీ చెందిన గల్లి బాయ్స్ యూత్ సభ్యులు 108 సిబ్బంది అయిన ఈఎంటి నర్సింలు, పైలెట్ లు మహేష్,నర్సింలు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువకులు సంగమేశ్వర్ ,జనార్ధన్ ,అనిల్ ,శివానంద్ ,శ్రీను ,కృష్ణ, సందీప్ ,రాము, నవీన్, బాలు ,చంద్రశేఖర్, నవీన్, నర్సింలు ,తదితరులు పాల్గొన్నారు.

---

## స్థానిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి

◆బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు
◆టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19):**
స్థానిక ఎన్నికలలో గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు, టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్ అన్నారు. శనివారం కుల్కచర్ల మండలం పరిధిలోని బండమీది తండాలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గుడల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటుచేసి వారు మాట్లాడారు... పేద ప్రజల అభ్యున్నతి కోసం భారతీయ జనతా పార్టీ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేసిందని చెప్పారు. పేదల అభివృద్ధి ఎజెండగా భారతీయ జనతా పార్టీ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. అనంతరం బూత్ అధ్యక్షునిగా సాభావ మోహన్ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా అధ్యక్షులు చాలివేంద్రం మహేష్, మండల ఉపాధ్యక్షులు పెరుమల వెంకటేష్, పుటపాటి అంజిలయ్య, రామకృష్ణ, దర్యా తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రహ్లాద్ రావు.

---

## హెల్త్ ఆల్ సొసైటీ (బాలుర) వసతి గృహాన్ని తనిఖీ

### ◆జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్...



**మోమిన్ పెట్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19):**
వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండలం జిల్లా చైల్డ్ కేర్ కమిటీ అధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశాల మేరకు హెల్ప్ ఆల్ సొసైటీ (బాలుర ) వసతి గృహంను తనిఖీ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. శనివారం జిల్లా శిశు సంక్షేమ అధికారి (ఎఫ్ఎసి) జయసుధ లతో కలిసి ఆయన (బాలుర)వసతి గృహం ను సందర్శించి రికార్డ్స్ ను పరిశీలించారు. దార్మెంటరి , వాష్ రూంలను పరిశీలించి, సెక్యూరిటీ , పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారా, మెనూ ప్రకారము భోజనం పెడుతున్నారా, పూర్తి వివరాలు సంబంధిత వార్డెన్ లతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా మేను ప్రకారము వారికి ఆహారం అందించాలని, ప్రతినెల పిల్లలకు హెల్త్ చెకప్ చేయించాలని, అదేవిధంగా రికార్డ్స్ మెయింటెనెన్స్ చేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశించారు. దీని యొక్క నివేదికను జిల్లా కలెక్టర్ కు సబ్మిట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమాధికారి (ఎఫ్ఎసి) జయసుధ మరియు సిడబ్ల్యుసి కమిటి మెంబర్స్ ఉన్నారు.



---

## జీతాలు ఇచ్చి కార్మికులను ఆదుకోండి....

### ◆కమిషనర్ కి వినతి సమర్పించిన భాజాపా నేతలు



**కీసర,మేజర్ న్యూస్,( ఏప్రిల్ 19):**
దమ్మాయిగూడ మున్సిపాలిటీలో పారిశుద్ధ కార్మికులను సకాలంలో జీతాలు ఇవ్వకపోడంపై భాజాపా నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు అసలే అంతంతమాత్రం జీతాలు అందులో నెలల తరబడి జీతాలు ఆపితే వారి జీవితం ఎలా గడుస్తుందని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ను ప్రశ్నించారు. ప్రతినెల సకాలంలో కార్మికులకు జీతాలు అందించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. గత రెండు నెలలుగా సిబ్బందికి జీతాలు రానందున సిబ్బంది ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని గుర్తుచేశారు. పక్కన ఉన్న నాగారం మున్సిపాలిటీ ఫిబ్రవరి జీతాలు ఇచ్చిన దమ్మాయి గూడలో ఎందుకు ఇవ్వడం లేదన్నారు. దీనికి సంబంధించి తక్షణమే చర్యలు తీసుకోవాలని లేదంటే సోమవారం నాడు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాగారం మాజీ చైర్మెన్ కొకుట్ల చెంద్రారెడ్డి, బిఎమ్ ఎస్ నాయకులు రాము, మోర నాగమల్లా రెడ్డి, సామల భరత్ రెడ్డి , డొంకెన రవీందర్ గౌడ్, రామిడి బాపి రెడ్డి, మహిళా మోర్చా మునిసిపల్ అధ్యక్షురాలు రోత్తమ్ ప్రశాంతి, దాసరి సరెండర్ రెడ్డి, దసారం సతీష్ కుమార్, కే కుమార్, జరిపిటి ఆంజనేయులు, తడుక కృష్ణ, సాయికృష్ణ చారీ, చక్రపాణి, ర్ సురేష్ పలువురు పాల్గొన్నారు.

---



## గుండెపోటుతో ఉపాధి హామీ కూలి మృతి...

**పెద్దేముల్, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 19):**
గుండెపోటుతో ఉపాధి హామీ కూలి మృతి చెందిన సంఘటన శనివారం మండల పరిధిలోని దుగ్గాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని దుగ్గాపూర్ గ్రామానికి చెందిన వడ్డే పెద్ద అమృతయ్య (59) రోజు మాదిరిగానే శనివారం ఉదయం కూడా ఉపాధి హామీ పనుల నిమిత్తం వెళ్లారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న అమృతయ్యకు పనిచేస్తున్న చోటే గుండెపోటు వచ్చింది. గమనించిన మిగతా కూలీలు అమృతయ్యను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. మృతుడు అమృతయ్య మరణం పట్ల ఎంపీడీవో రతన్ సింగ్ సంతాపం ప్రకటించి, ప్రభుత్వం నుంచి రావాల్సిన సహాయం అందజేస్తామన్నారు.

# అద్దంకి దయాకర్ ఎమ్మెల్సీ పదవి నుండి భర్తరఫ్ చేయాలి

## ★బీజేపీ రాష్ట్ర నాయకులు పల్లెకృష్ణ గౌడ్



కందుకూరు, మేజర్ మేజర్న్యూస్ ( ఏప్రిల్ 19): తమ రాజకీయ స్వార్ధం కోసం హిందూ దేవాలయాలపై దేశ ప్రధాని నరేంద్రమోడి పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పారీ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఎమ్మెల్సీ పదవి నుండి భర్తరఫ్ చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు పల్లె కృష్ణ గౌడ్, జిల్లా నాయకులు జిట్టా రాజేందర్రెడ్డి, సాధ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో దయాకర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హిందువులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ రాజకీయలలో పబ్బం గడుపుతున్న అద్దంకిపై రాజకీయాలకు శాశ్వితంగా దూరంగా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రధానిపై తన ఇష్టాను సారంగా వ్యాఖ్యలు చేయడం అతని చిల్లర చేష్టలకు పరాకాష్టగా మారిందని, పిచ్చికుక్క కరిచిన మాదరిగా అతని చేష్టలు ఉన్నాయని అన్నారు. అతని మానిసిక స్థితి బాగలేకపోతే ఆసుపత్రిలో చేర్పించాలని పేర్కొన్నారు. హిందువుల జోలికి వస్తే చూస్తు ఊరుకోమని హె చ్చరించారు. ఓబిసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య, కార్యవర్గ సభ్యులు నల్లబోలు నర్సింహరెడ్డి, బొక్క సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బక్క మల్లేష్, ఉపాధ్యక్షులు సురసాని భూమిరెడ్డి, కిసాన్మోర్చ అధ్యక్షులు కళ్లెం చెన్నారెడ్డి, నాయకులు గంగుల వెంకట్రెడ్డి, చిలుకల రఘునందన్, వరుణ్,నవీన్, ప్రవీణ్, అంజనేయులు, దయాకర్రెడ్డి,బాల్రాజ్, కృష్ణ గౌడ్, చెన్నయ్య, నరేందర్ ముదిరాజ్, మల్లేష్. పి.శ్రీనివాస్రెడ్డి, అంజయ్య, శ్రీశైలం, బాను, మహేష్, సురేష్, శేఖర్, యాదగిరి, సత్యనారాయణ గౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదర్శ ప్రాయుడు వివేకానందుడు : ఏఎంసి డైరక్టర్ భాస్కర్ గౌడ్

షాద్నగర్, మేజర్న్యూస్ (ఏప్రిల్ 19): స్వామి వివేకానందుడి జీవితం నేటి సమాజంలో అందరికీ ఆదర్శప్రాయమని షాద్నగర్ మార్కెట్ కమిటీ డైరక్టర్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రంలో స్వామి వివేకానంద జీవిత సందేశం పుస్తకాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎంసి డైరకర్ భాస్కర్గౌడ్ మాట్లాడుతూ ప్రపంచానికి హిందూ దర్మం గురించి వివరించడమే గాక దాని ప్రాముఖ్యత గురించి తెలియజె ప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని తెలిపారు. ఆయన రచించిన రచనలు ప్రజలకు జ్ఞానోదయాన్ని కలిగిస్తాయన్నారు. షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామంలో పిల్లలకు, యువకులకు స్వామి వివేకానంద జీవిత సందేశానికి చెందిన 2 వందల పుస్తకాలను అందిస్తున్నట్లు తెలిపారు. వివేకానందుడి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని యువత పట్టుదలతో ముందుకు సాగి అనుకున్న లక్ష్యాలను సాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ చంద్రశేఖర్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి విజయ్, పాఠశాల కమిటీ మాజీ ఛైర్మెన్ కొడిగటి నాగరాజు, ఉపాధ్యాయులు కరుణాకర్గౌడ్, కృష్ణారెడ్డి, లత, భూదేవి,



గంగమ్మ, సుమలత, విజయ్కుమార్, నవనీత, రజిత, అరుణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు ఖాజాపాషా, దిద్దెల జంగయ్య, దిద్దెల ముత్యాలు, రాజేందర్, రామకృష్ణ, మాజీ ఉప సర్పంచ్ ఖాజాపాషా, సిలివేరు చంద్రయ్య, రొయ్యల జంగేశ్, మొయిజ్ఖాన్, జానకిరాములు, పట్నం జంగయ్య, కసబ్ వంశి, అంజద్, కసబ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# హిందువులకు రక్షణ కల్పించాలి

- ▶▶ చింతల వెంకన్న సౌకుంట శ్రీనివాస్ బల్వంత్ రెడ్డి
- ▶▶ హిందువుల పై దాడిని ఖండిస్తూ విహెచ్పి ,బజరంగ్దళ్, బిజెపి బీజేవైఎం ధర్న






మహేశ్వరం,మేజర్న్యూస్(ఏప్రిల్ 19): హిందువులకు రక్షణ కల్పించాలని ప్రాంత సహ కార్యదర్శి చింతల వెంకన్న, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాస్ , బల్వంత్ రెడ్డి వెంకట్ రెడ్డిలు అన్నారు.శనివారం హిందువులపై జరుగుతున్న దాడిని ఖండిస్తూ రంగారెడ్డి జిల్లా విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ బిజెపి బిజెవైఎం ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... వక్ఫ్ చట్టం అమలు చేసిన తర్వాత ముస్లిం మైనార్టీలు కావాలని పశ్చిమ బెంగాల్ ,తెలంగాణ రాష్ట్రంలో హిందువులకు రక్షణ లేకుండా పోతుందని భయంతోనే ప్రాణాలను గుప్పిటిల్లో పెట్టుకోని బతుకుతున్నారని అన్నారు.హిందువుల రక్షణ కోసం ప్రతి ఒక్కరు కలసి రావలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్రెడ్డి, అనంతయ్యగౌడ్ ,బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు టి యాధిష్,న్యాయవాది అశోక్, చింతల వెంకట్రెడ్డి,ఎర్ర రాఘువేందర్, మండల రాజు,సురేష్ ,నరేష్ కుండే కుఎమార్,ఈశ్వర్,బోద యాదగిరిరెడ్డి, దేశ్యనాయక్, రాం రెడ్డి ,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల కౌలు రైతు అశోక్రెడ్డి మృతి

### భారతీయ కిసాన్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విద్యాసాగర్



కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 19) : విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల కౌలు రైతు అశోక్రెడ్డి మృతి చెందినట్లు భారతీయ కిసాన్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విద్యాసాగర్ అన్నారు. శనివారం కొందుర్గు మండల పరిధిలోని చిన్న ఎల్కిచర్ల గ్రామ పంచాయితి సోమారంపాడ్ గ్రామ శివారులో గత మూడురోజుల క్రితం విధ్యుత్ షాక్తో మృతి చెందిన అశోక్రెడ్డి కుటుంబాన్ని భారతీయ కిసాన్ సంఘం సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మృతి చెందిన అశోక్రెడ్డి కుటుంబానికి అండగా ఉంటానని భరోసానిచ్చారు. విధ్యుత్ అధికారుల నిర్లక్ష్యం పట్ల అశోక్రెడ్డి మృతి చెంది వారి కుటుంబపెద్ద దిక్కును కోల్పోయారని తెలిపారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న అశోక్రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘం సభ్యులు సత్యనారాయణరెడ్డి, నర్సింహులు, విద్యాసాగర్, కుర్వ నర్సింహులు, రాయికంటి రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకి దయాకర్,అంజన్ కుమార్ యాదవ్ పై మీర్ పేట్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లపై చేసిన అనుచిత హ్యాఖ్యలను ఖండిస్తున్నాం




బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 19): భారతీయ జనతా పార్టీ దేశ ప్రధాని, కేంద్రమంత్రి లపై అనుచిత హ్యాఖ్యలు చేసిన అద్దంకి దయాకర్, అంజన్ కుమార్ యాదవ్ లపై మీర్ పేట్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మీరుపేట పోలిసు స్టేషన్లో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, అంజన్ కుమార్ యాదవులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు చేవెళ్ల మహేందర్ చింతల రాఘవేందర్ ముదిరాజు భారతీయ జనతా యువమోర్చా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మీర్ పేట్ పోలీస్ స్టేషన్లో సిఐ నాగరాజు ఎస్ఐ సుధాకర్ రాజశేఖర్ గౌడ్ కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ బీజేవైఎం అధ్యక్షులు ప్రదీప్ మీర్ పేట్ బిజెపి ప్రెసిడెంట్ ముఖేష్ ముదిరాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కరుణానిధి, స్టేట్ ఆఫీస్ హైందవి రెడ్డి, కిసాన్ మోర్చ మీర్ పేట్ మున్సిపల్ ప్రెసిడెంట్ గోలి శ్రీనివాసరెడ్డి, విక్కీ సాగర్, కసిరెడ్డి వెంకటరెడ్డి, బీజేవైఎం నాయకులు పవన్, కృష్ణ, రాఘవేందర్ గౌడ్, మనీష్ ముదిరాజ్, సాయి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ లక్ష్యం

## జల్ పల్లిలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19):భారతదేశ స్వతంత్రం, ప్రజాస్వామ్యానికి నిర్మాతగా నిలిచిన కాంగ్రెస్ దేశ రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం చేపట్టిందని జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం శనివారం జల్ పల్లి మున్సిపాలిటీ కొత్తపేట్ గ్రామ బస్తీలలో మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు, జల్ పల్లి కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేసిందని అన్నారు. రాష్ట్రంలో సన్న బియ్యం పథకం ప్రతి పేదవాడి ఆకలి తీరుస్తుందని తెలిపారు. గత పాలకుల ప్రభుత్వం పది సంవత్సరాల పాటు అధికారంలో ఉండి, రాష్ట్రాన్ని మొత్తం అప్పుల పాలు చేశారన్నారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకలి తీరుస్తూ, ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు



అందిస్తుందన్నారు. జల్ పల్లి కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి కార్యకర్త ఒక సైనికుడల పని చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తయ్యబ్ దయాని, అహ్మద్ బామ్, అబ్దుల్ భారీ, సయ్యద్ అబ్దుల్ రవుఫ్, నవీన్ గౌడ్, బాబు, నవాజ్, మల్లికార్జున్, శ్రవణ్, శాంతమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# అదృశ్యమైన వ్యక్తి



## మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి మిస్సింగ్

బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 19):మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెల్ గూడ ఓంకార్ నగర్ కు చెందిన బాణాల నరేష్ రెడ్డి (37) బొడ్రాయి దగ్గర నరేష్ పేరుట షాప్ నిర్వహిస్తాడనీ 22 ఫిబ్రవరి 2025 మధ్యాహ్నం బయటకు వెళుతున్నానని తన భార్యకు చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిపోయి తిరిగి ఇంటికి రాలేదు అతని గురించి ఎక్కడ వెతికినా ఆచూకీ లభించలేదని అతని భార్య బాణాల లయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిార్ పేట్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. పై ఫోటోలో వ్యక్తి ఎవరికైనా కనిపిస్తే మీర్ పేట్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వవలసిందిగా సి ఐ నాగరాజు కోరారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతులు

# దళారులను నమ్మి మోసపోవద్దు ....

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
- లబ్ధిదారులకు రూ.13,01,508/- కల్యాణలక్ష్మీ,షాదీముబారక్ చెక్కులు పంపిణీ



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**యాలాల,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19):**
రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు.శనివారం మండలం పరిధిలోని దేవనూరు గ్రామంలో డీసీఎంఎస్ విశ్వనాథ్ పూర్ ఐకెపి యాలాల ఐకేపీ,యాలాల ఏకలవ్య ఫౌండేషన్,సంగెంఖుర్దు గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతును రాజును చేయడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లు పండిస్తున్న రైతులకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తోందన్నారు.అధికారులు కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లు అందుబాటులో ఉంచి వర్షానికి ధాన్యం తడవా కుండా,రైతులకుఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆదేశించారు.రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని,గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందన్నారు.ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా సన్నబియ్యం కొత్తరేషన్ కార్డులను త్వరలో అందజేయున్నట్లు వెల్లడించారు.అనంతరం మండలానికి చెందిన 13 మంది లబ్ధిదారులకు యాలాల్ ఎంపీడీవో కార్యాలయంలో రూ. 13,01,508/- విలువ గల కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి స్థానిక నాయకులతో కలసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, సీనియర్ నాయకులు హన్మంత్ ముదిరాజ్,అక్బర్ బాబా,అమృతప్ప మొదలయ్య, మాజీ యువజన కాంగ్రెస్ నాయకులు గాజుల మన్నాన్,అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



దేవనూరు గ్రామంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

## స్వామివారి సన్నిధిలో అన్నదానం చేసిన శుభప్రద్ పటేల్

### పెద్ద ఎత్తున హాజరైన భక్తులు,పలువురు

**తాండూరు మేజర్ న్యూస్(ఏప్రిల్ 19):**
తాండూరు పట్టణంలో జరుగుతున్న శ్రీ భావిని బద్రేశ్వర స్వామి జాతర వేడుకల్లో భాగంగా శనివారం నాడు రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నదాన కార్యక్రమం నిర్వహిఒచారు.కొత్తగ ఏర్పాటు చేసిన అన్నదాన సత్రంలో ఈ అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు.పలువురు నేతలు, మిత్రబృందం తోపాటు, పలువురు అధికారులతో కలిసి ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ స్వామివారి జాతరలో అన్నదానం నిర్వహించడం సంతోషంగా ఉన్నదని,స్వామి వారి ఆశీస్సులతో తాండూరు ప్రాంతం ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అయాన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మెన్ విజయ్ కుమార్,ఆలయ కమిటీ చైర్మన్ పటేల్ కిరణ్,ఈఓ శేఖర్ గౌడ్,వీరశైవ సమాజం ప్రతినిధులు ఆర్.బస్వరాజ్, సుధాకర్,విజయ్ కుమార్,సోమశేఖర్,శ్రవణ్ తోపాటు పలువురు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న శుభప్రద్ పటేల్.

## పశ్చిమ బెంగాల్ లో హిందువులపై దాడులు....

### ఘట్‌కేసర్ లో విశ్వహిందూ పరిషత్ నిరసన ప్రదర్శన

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 19):**
పశ్చిమ బెంగాల్ లో హిందువులపై దాడులు, మరణకాండను ఖండిస్తూ విహెచ్ పి పిలుపుమేరకు ఉప్పల్ జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయుడు ఆదేశాల మేరకు శనివారం ఘట్‌కేసర్ లో విహెచ్ పి ఉప్పల్ జిల్లా ఉపాధ్యక్షుడు పసులాది చంద్రశేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు.ఈ కార్యక్రమానికి ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, పెద్ద ఎత్తున వీహెచ్ పి కార్యకర్తలు హాజరు కాగా ఘట్‌కేసర్ ప్రధాన రహదారిపై నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్దబోయిన అరవింద్ ముదిరాజ్, తలుపునూరి గణేష్ గౌడ్, శ్రీనివాస్ చారి, లంబ శ్రీనివాస్ యాదవ్, ఊట్కూరి రోహిత్ గౌడ్, తిరుమలేష్, రాకేష్ యాదవ్, రిషి వరణ్ ముదిరాజ్, శివ చారి, ప్రశాంత్, కృష్ణమాచారి, దీపం వ్యాస్, హర్ష ముదిరాజ్, కంది ప్రవీణ్ కుమార్, సోలంకి బాలాజీ, వీరేశం, సగ్గు మోహన్ రావు, మేడబోయిన బాలరాజు ముదిరాజ్ పాల్గొన్నారు.




## గ్రామీణ ప్రాంత క్రీడాకారులు దేశవాళీ క్రీడల్లో రాణించాలి....

### మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19):**




విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేస్తున్న నాయకులు.

గ్రామీణ ప్రాంత క్రీడాకారులు దేశవాళి క్రీడల్లో రాణించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం కుల్కచర్ల మండలం పరిధిలోని ముజాహిద్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన కండక్టర్ చంద్రయ్య విద్యార్థులకు ఉచితంగా క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక విద్యార్థి క్రీడారంగంలో రాణించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, స్థానిక నాయకులు చంద్ర భూపాల్ రావు, షర్ఫుదిన్, భీమ్ భాస్కర్, సోమలింగం, గుండా బాలకృష్ణ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం .....

### అంగన్వాడి టీచర్ పుష్ప



**చౌడాపూర్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19 ):**
చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ పుష్ప ఆధ్వర్యంలో పౌష్టికాహారం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి హాజరై మాట్లాడుతూ... పోషణ పక్షం అనేది పోషకాహారం మరియు ఆరోగ్య అవగాహన కోసం నిర్వహించే ఒక ప్రత్యేక కార్యక్రమం అని ఇది ప్రధానంగా గర్భిణీలు బాలింతలు మరియు పిల్లల పోషకాహార అవసరాలను తీర్చడమే లక్ష్యంగా పెట్టుకొని పోషక విలువలు గల ఆహారం అందించి ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించడమే లక్ష్యంగా పౌష్టికాహరం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా చిన్నపిల్లలకు బాలామృతంతో పాటు ఆకుకూరలు, గుడ్లు,పండ్లు, చేపలు, సిరిధాన్యాలు వంటి పోషక విలువలు గల ఆహారాన్ని అందిస్తే బరువు తక్కువగా ఉన్న పిల్లలు బరువు పెరుగుతూ ఎత్తు పెరగడం మరియు ఆరోగ్యకరమైన జీవితాన్ని చిన్నపిల్లలకు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మరకలు అంగన్వాడీ టీచర్లు,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దస్తయ్య, లక్ష్మీ,రేష్మ మరియు అంగన్వాడీ టీచర్ల బృందం,మహిళలు,గర్భిణీలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ఐఐఈసిపి సర్టిఫికెట్ లను అందుకున్న ఏయూ అధ్యాపకులు.....

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 19):**
వెంకటాపూర్ లోని అనురాగ్ యూనివర్సిటీ కి చెందిన వివిధ విభాగాల నుండి ఐఐఈసిపి కి ఎంపికైన 19 మంది అధ్యాపకులు వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ అర్చనా మంత్రి చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందుకున్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులను యూనివర్సిటీ యాజమాన్యం అభినందించారు. కార్యక్రమంలో అనురాగ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ విజయ్ కుమార్, సిఎస్ సి డీన్ డా. విష్ణుమూర్తి, ఏసీఈ డైరెక్టర్ డా. రఘు ఇంద్రకంటి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మల్లేశా పాల్గొన్నారు.



# యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు పూర్తి స్థాయి ఏర్పాట్లు...

**- రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి - క్షేత్రస్థాయిలో అమలుకు అన్ని సిద్ధం చేశాం : కలెక్టర్ గౌతం**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఏప్రిల్,19):యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను రైతులకు అనుకూలంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయి చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం సచివాలయం నుంచి పౌరసరఫరాల కమిషనర్ డి.ఎస్. చౌహాన్‌తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ %-% "రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. యాసంగి సీజన్‌లో 70 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటివరకు 8 లక్షల మెట్రిక్ టన్నుల వరి సేకరించాం. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 8,329 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం" అని తెలిపారు. రైతులు కేంద్రాలకు వచ్చేటప్పుడు ఎదురయ్యే సమస్యలను నివారించేందుకు త్రాగు నీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు వంటి సదుపాయాలను తప్పనిసరిగా కల్పించాల్సిందిగా మంత్రి స్పష్టం చేశారు.




వేసవిలో త్రాగు నీటి కొరత లేకుండా మిషన్ భగీరథ ఇంజి నీర్లు, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా అర్హులైన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కొనసాగుతుందని, గోదాముల్లో నిల్వల పరిశీలన, నాణ్యత తనిఖీలపై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.క్షేత్రస్థాయిలో అమలుకు అన్ని సిద్ధం చేశాం : కలెక్టర్ గౌతం ఈ సమావేశంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ మాట్లాడుతూ %-% "రైతులు కేంద్రాలకు వచ్చేటప్పుడు వేచి ఉండే పరిస్థితులు లేకుండా అన్ని సదుపాయాలు కల్పించాం. త్రాగునీరు, షెడ్లులు, టెంట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయి. ధాన్యం సేకరణ అనంతరం గోదాములకు వేగంగా తరలింపు జరుగుతోంది. ప్రతి కేంద్రంలో అధికారులు మానిటరింగ్ చేస్తున్నారు" అని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- రూ. 4 కోట్ల72 లక్షల నిధులతో చేపట్టనున్న అభివృద్ది పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
- ఆగపల్లిలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





మంచాల, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 19) : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మండలంలోని ఆగపల్లి, కాగజ్‌ఘట్, జాపాల, అస్మత్ పూర్ గ్రామాలలో శనివారం ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. .కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతామని అన్నారు. అభివృద్దిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. మంజూరు చేసిన పనులను నిర్ణీత సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆగపల్లి గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి మాట్లాడుతూ.. రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుందన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ చైర్మెన్ గురునాథ్ రెడ్డి, ఎంపిడివో బాలశంకర్, తహసీల్దార్ ఎంవివి ప్రసాద్, డిఈ అబ్బాస్, ఎంపివో ఉమారాణి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్దన్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, మండల అద్యక్షుడు రాంరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల రాజు, మండల ఉపాద్యక్షులు బద్దుల బాల్‌రాజ్ యాదవ్, యువ నాయకుడు డాక్టర్ ఏర్పుల సంజీవ్, మాజీ ఎంపిపి గుండెమోని జయమ్మ మల్లేష్, పిఏసిఎస్ డైరెక్టర్ జెనిగె వెంకటేష్, జిల్లా నాయకులు చీమల జంగయ్య యాదవ్, బైరిక రమాకాంత్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నద్మ నరేందర్ రెడ్డి,పల్లాటి జయానందం, ఆగపల్లి గ్రామశాఖ అద్యక్షుడు సావత్ రాజు, బద్దుల అజయ్, మైనార్టీ నాయకులు వాజీద్, మహ్మద్ సజ్జాద్, యువజన కాంగ్రెస్ నాయకులు సికిందర్ రెడ్డి, రాఘవ కురుమ, కసరమోని రాజేష్ యాదవ్, బురుగు ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలి : ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మిబాయ్



కొత్తూరు,మేజర్ న్యూస్ : నందిగామ మండల రంగాపూర్ పంచాయతీ పరిధిలోని సలివేంద్ర గూడ గ్రామాల్లో ఎ డబ్ల్యు సి పోషక పక్షం లో భాగంగా కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. దాంతో రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుందని తెలిపారు. తల్లిపాలు సులువుగా జీర్ణం అవుతాయని అన్నారు. అలర్జీ లాంటి ప్రమాదాలు తల్లి పాలు పట్టడం వల్ల దరి చేరనీయవని అన్నారు. బిడ్డ పుట్టిన నాటి నుంచి కనీసం ఆరు నెలల వరకు తల్లిపాలు బిడ్డకు తాగించడం వలన మేధాశక్తి పెంపొందుతుందని అన్నారు. రంగాపూర్ గ్రామ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ తల్లుల పరిశుభ్రతపై, తడి చెత్త పొడి చెత్త, ఇంకుడు గుంతల పై వేసవిలో నీటిని వృధా చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో నాట్కో ట్రస్ట్ సత్యనారాయణ, కొత్తూరు పిహెసి నుండి పిడి హెచ్ బి జాన్స్, ఎ న్ ఎమ్ ధనలక్ష్మి, సుజాత, సంతోష్, ఆయలు , ఆశావర్కర్లు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

**- పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక - రూ. లక్ష చొప్పున తొలి దశ బిల్లుల మంజూరు - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19): తెలంగాణ రాష్ట్రంలో పేదల సొంతింటి కల ఆశయాన్ని సాకారం చేసేందుకు గాను ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో భాగంగా నిరుపేదలైన అర్హులకే ఇళ్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు అనుగుణంగా ప్రతి మండలంలోని ఒక గ్రామం చొప్పున గత జనవరి 26న ప్రభుత్వం ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిందన్నారు.బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయితే లక్ష రూపాయలు, పైకప్పు స్థాయి దాటిన తర్వాత లక్ష రూపాయలు, స్లాబ్ పూర్తయ్యాక రూ. 2 లక్షలు, మొత్తం పనులు పూర్తయ్యాక మిగిలిన లక్ష రూపాయలతో కలిపి ఇలా మొత్తం రూ. 5 లక్షలను ప్రభుత్వం లబ్ధిదారులకు చెల్లిస్తోందన్నారు.పైలట్ ప్రాజెక్టు కింద జిల్లాలో మొదటి విడతలో భాగంగా మొత్తం (2285) మంది లబ్ధిదారులను గుర్తించామన్నారు.ఇందులో (340) మంది ఇళ్ల నిర్మాణాలకు మార్కింగ్ చేయగా, (45) మంది లబ్ధిదారులకు బేస్మెంట్ స్థాయి వరకు ఇళ్ల నిర్మాణం జరిగిందన్నారు.ఇందులో భాగంగా తొలి విడతగా.. బేస్మెంట్ దశ నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి లక్ష రూపాయల చొప్పున ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని, జిల్లాకు సంబంధించి బెస్మెంట్ పూర్తయిన నిర్మాణాలకు ఇప్పటివరకు మొత్తం (26) మంది లబ్ధిదారులకు రూ. లక్ష చొప్పునఈ నెల 15 న రాష్ట్ర ముఖ్య మంత్రి చేతుల మీదుగా చెక్కులు అందజేశారన్నారు. 26 లక్షలు వారి అకౌంట్లలోకి ప్రభుత్వం నగదు జమ చేసినట్లు ఆయన వెల్లడించారు. మిగతా లబ్ధిదారులకు కూడా జమ అవుతాయన్నారు. మిగతా లబ్ధిదారులు త్వరతగతిన బేస్ మెంట్ నిర్మాణం పూర్తి అయిన వారు తదుపరి నిర్మాణం పనులు మొదలు పెట్టాలని, మిగతా వాటికీ ఋణం మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. రెండవ దశ లో లబ్ధిదారుల ఎంపిక జరుపబడుతుందని తెలిపారు.మిగిలిన గ్రామాల్లో కూడా అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు ఈ నెల 22 నుంచి 30వ తేదీ లోపు మండల స్థాయి అధికారులు పరిశీలన ప్రక్రియను పూర్తిచేసి, మే 2వ తేదీన గ్రామ పంచాయతీ/వార్డు కార్యాలయాల్లో లబ్ధిదారుల జాబితాను ప్రదర్శిస్తామని, మే 5వ తేదీన అర్హులైన లబ్ధిదారులకు మంజూరు ఇస్తామని ఆయన తెలిపారు.

## అడ్డగోలుగా మిషన్ భగీరథ పనులు : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 19): గత బీఆర్ఎస్ హయాంలో గ్రామాలతో పాటు పట్టణాల్లో ఇష్టంవచ్చినట్లు అడ్డగోలుగా మిషన్ భగీరథ పనులు చేపట్టారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మండిపడ్డారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 7,8 వార్డులలో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ సమయంలో మిషన్ భగీరథ పైప్‌లైన్‌ల ఏర్పాటు కోసం మంచిగా ఉన్న సిసి రోడ్లను ఇష్టారీతిన ధ్వంసం చేసి అలాగే వదిలేశారన్నారు. ప్రస్తుతం వాటి స్థానంలో నూతన సిసి రోడ్ల నిర్మాణాలు చేపడుతామన్నారు. ప్రజలకు అవసరమయ్యే అన్ని సౌకర్యాలను కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని, ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బంది కలిగే నిర్ణయాలు ఉండవన్నారు. ఇప్పటికే ప్రజల కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని, భవిష్యత్‌లో మరిన్ని పథకాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. మంచి కార్యక్రమాలను ఉద్యమంలా చేపట్టేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని ప్రజలంతా ప్రభుత్వానికి సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సునీత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, మాజీ మున్సిపల్ చైర్మెన్ విశ్వం,మాజీ కౌన్సిలర్ శాంతమ్మ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ భద్రేశ్వర స్వామి

# రథోత్సవం వేడుకలు

- వేడుకల్లో పాల్గొన్న పలువురు ప్రముఖులు.
- రథోత్సవానికి పెద్ద ఎత్తున హాజరైన భక్తులు.
- ఎక్కడ చూసినా కిక్కిరిసిపోయిన భక్తులు.

**తాండూరు మేజర్ న్యూస్(ఏప్రిల్ 19):** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోనే ఎంతో ప్రసిద్ధి గాంచిన శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా శనివారం నాడు రథోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.వారం నుండి జాతర ఉత్సవాలు ప్రారంభమైన ప్రధాన ఘట్టాలైన రథోత్సవం శనివారం రాత్రి జరగగా లంకా దహనం నేడు ఆదివారం అర్ధరాత్రి సమయంలో జరగనుంది.ఈ రథోత్సవానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.రథోత్సవం కోసం సాయంత్రం కలశ ధారణ చేశారు.రాత్రి 11:00 తర్వాత రథోత్సవం ప్రారంభించారు.ప్రతి ఏటా మాదిరిగానే చైత్ర మాసంలో ఈసారి కూడా బద్రేశ్వర స్వామి జాతర ఉత్సవాలను ప్రారంభించారు.ముఖ్యంగా భద్రేశ్వర స్వామి వారి సన్నిధిలో కొత్తగ వారం రోజుల క్రితం అన్నదాన సత్రం ను ప్రారంభించారు.ఈ అన్నదాన సత్రంలో ప్రతిరోజూ వందలాది మంది ఉచిత భోజనం కూడా చేస్తున్నారు.అన్ని వసతులతో కుడి ఈ సత్రాన్ని ప్రారంభించారు.జాతర ఉత్సవాల్లో భాగంగా పలువురు విరాళాలు ఇచ్చి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.భావిగి భద్రేశ్వర స్వామి జాతర ఉత్సవాలకు తాండూరు నియోజకవర్గం ప్రాంతం భక్తులు,ప్రజలు కాకుండా చుట్టుపక్కల జిల్లాలైన మహబూబ్ నగర్,మెదక్ జిల్లాల తోపాటు ప్రక్క రాష్ట్రాలైన కర్ణాటక,మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.జాతార ఉత్సవాలకు సంబంధించి పోలీసు శాఖ వారు కూడా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.బందోబస్తు కోసం 2 డీఎస్పీ లు,7 మంది సీఐ లు,20 మంది ఎస్.ఐ లు,11 మంది ఏ.ఎస్.ఐ లు,31 మంది హెడ్ కానిస్టేబుల్ లు,41 మంది హెూమ్ గార్డ్ లతో భద్రత ఏర్పాటు చేశారు.మొత్తం మీద 250 కి పైగా పోలీసులతో భారీ బందోబస్తు ముఖ్యంగా అవసరమున్న చోట ప్రత్యేక పోలీసులను ఏర్పాటు చేసినట్లు తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి పేర్కొన్నారు.పల్లకి సేవ,రథోత్సవాన్ని సీసీ కెమెరాలతో పర్యవేక్షణ చేస్తున్నట్లు,ప్రధాన కూడలిలా దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు.భద్రతలో భాగంగా చోరీలు,అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు మఫ్టీలో ఉంటూ పోలీసులు నిఘా పెట్టినట్లు ఆయన వెల్లడించారు.జాతర వేడుకలకు సంబంధించి వారం రోజుల నుంచి ఆలయ కమిటీ చైర్మెన్ పటేల్ కిరణ్,ఈఓ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.ఎప్పుడులేని విధంగా పటేల్ కిరణ్ ప్రత్యేక చొరవతో పెద్ద ఎత్తున పట్టణంలోని ప్రధాన విధుల్లో స్వామివారి కటౌట్ లను ఏర్పాటు చేశారు.ఈ రథోత్సవ వేడుకలకు పలువురు ప్రముఖులు హాజరై వేడుకల్లో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,తాజా మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి తోపాటు వివిధ పార్టీలకు చెందిన నేతలు,వివిధ కులసంఘాల నేతలు పలువురు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



రథోత్సవ వేడుకల దృశ్యం.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన కలెక్టర్




**మర్పల్లి,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19):** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.శనివారం మర్పల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామాలు వంటి సేవలు సులభతరం అవుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజలు దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డీఓ వాసు చంద్ర, తాసిల్దార్ మునీరుద్దీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.





# తాండూరులో రెండు రోజుల పాటు మద్యం షాపులు బంద్

- జాతర సందర్భంగా మూతపడ్డ వైన్ షాపులు.
- విచ్చలవిడిగా అక్రమ మద్యం అమ్మకాలు
- చోద్యం చూసిన ఎక్సైజ్,సివిల్ పోలీసులు




మూతపడ్డ మద్యం దుకాణాలు.

**తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19):** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో రెండు రోజుల పాటు మద్యం షాపులు బంద్ కానున్నాయి.ఈ మేరకు మద్యం షాపులు మూసివేయాలని ఎక్సైజ్ శాఖ అధికారులు ఆదేశాలు జారీచేశారు.దీంతో నిన్నటీ రోజు శనివారం తోపాటు నేడు ఆదివారం కూడా వైన్ షాపులు మూసివేయనున్నారు.తాండూరు పట్టణంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ భావిగి భద్రేశ్వర జాతర ఉత్సవాల సందర్భంగా వైన్ షాపులు మూత పడ్డాయి.శని,ఆదివారం నాడు రథోత్సవం,లంక దహనం సందర్భంగా వైన్ షాపులను మూసి వేయాలని ఆదేశాలు జారీ చేశారు.ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా రెండు రోజుల పాటు మద్యం విక్రయాలను నిలిపివేశారు.ఎక్కడ ఐన మద్యంను అక్రమ అమ్మకాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు.సోమవారం నాడు మద్యం దుకాణాలు ఎడవిధిగా తెరుచుకోనున్నాయి.ఇదిలా ఉండగా మద్యం దుకాణాలు మూసివేయడంతో ఎక్కడబడితే అక్కడ అక్రమ మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి.నడి పట్టణం తోపాటు పట్టణ పరిసర ప్రాంతాల్లోని వివిధ కాలనీ లల్లో విచ్చలవిడిగా వివిధ షాపులలో మద్యం అమ్మకాలు జరిపారు.మద్యం దుకాణాలు బంద్ అనగానే కొందరు ముందు జాగ్రతగా మద్యం ను కొనుగోలు చేసుకొని అధిక ధరలకు అమ్మకాలు జరిపారు.ఎక్సైజ్ శాఖ తోపాటు సివిల్ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని సర్వత్రా విమర్శలు వ్యక్తం అయ్యాయి.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం....

## నిరుపేద కుటుంబానికి అండగా బొంపల్లి కాంగ్రెస్ పార్టీ



**దోమ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19):** దోమ మండలపరిధిలో ని బొంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోళ్ల హన్మయ్య తల్లి కోళ్ల బీమమ్మ అకాల మరణం చెందడం జరిగింది.ఇట్టి విషయాని తెలుసుకున్న బొంపల్లి కాంగ్రెస్ పార్టీ అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేసి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ముందు ఉండి ఆదుకుంటామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి , పిఎసిఎస్ చైర్మన్ యాదవ్ రెడ్డి , గ్రామ పెద్దలు అంతి రెడ్డి , నరసింహారెడ్డి,పోరాటాల రామన్న, కార్యకర్తలు బాల్ రాజ్, మల్ రెడ్డి, రాము, చంద్రశేఖర్, భీమయ్య, బషీర్, కృష్ణయ్య, నర్సింలు, అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ చేవెళ్లలో నిర్మించాలని కలెక్టర్‌కు వినతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 19) : తెలంగాణ ఇంటిగ్రేటెడ్ స్కూల్ చేవెళ్లలోనే నిర్మించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్ శనివారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్నతెలంగాణ ఇంటిగ్రేటెడ్ స్కూల్ చేవెళ్లలోనే నిర్మించాలని కోరారు. చేవెళ్లలో నిర్మించడం వల్ల చుట్టుపక్కల మండలాల విద్యార్థులందరికి అందుబాటులో ఉంటుందన్నారు. రవాణ సౌకర్యం కూడా మెరుగ్గా ఉంటుందన్నారు. అందరి సౌకర్యం దృష్టిలో ఉంచుకుని చేవెళ్లలో నిర్మించాలని కలెక్టర్‌కు విన్నవించారు. దీంతో కలెక్టర్ స్పందిస్తూ.... తెలంగాణ ఇంటిగ్రేటెడ్ స్కూల్ చేవెళ్లలో నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు.

## ప్రజలకు మంచినీటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలి : మాజీ కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 19): మెదక్ జిల్లాలోని సింగపూర్ చెన్నై హైవే పెద్దపూర్ వద్ద నగరానికి వచ్చే నీటి ప్రాజెక్ట్ ద్యాం పగిలి పోవడంతో మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నార్సింగ్ మాజీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. ఈ మేరకు శనివారం ఆమె మాట్లాడుతూ.. గత నెల రోజుల నుంచి ఐదు రోజులకు ఒకసారి కూడా మంచినీటి సరఫరా జరగడం లేదన్నారు. దీంతో ప్రజలు తీవ్ర తాగునీటి ఇబ్బందులు పడుతున్నట్లు వివరించారు. ప్రజలు నీరు లేక అల్లాడిపోతున్నట్లు వెల్లడించారు. ఈ విషయంపై జలమండలి అధికారులు వెంటనే స్పందించాలని అన్నారు. రెండు రోజులకు ఒకసారి మంచినీటి సరఫరా జరగాలన్నారు. నార్సింగ్ గ్రామానికి నీటి సరఫరా సరిగా లేకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సౌకర్యార్థం నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని, ప్రజలకు ఇబ్బంది కాకుండా చూడాలని కోరారు.

## తలసేమియా బాధితుల కోసం రక్తదానం



గండిపేట్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19): తల సేమి యా బాధి తుల కోసం ప్రతి ఒక్క రూ సామా జిక బాధ్య తగా రక్త దానం చేయా లని ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బీజేఎంసీ కమిటీ సభ్యులు నరేందర్‌బాబు, విజయ్ పద్మనాభన్‌లు అన్నారు. శనివారం ఆల్ కాలనీస్ ఆఫ్ బీజేఎంసీ, ఎస్ఎంఆర్ అపార్టుమెంట్ అధ్యక్షులు శ్రీనివాస్‌ల సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తలసేమియా వ్యాధి ప్రమాదకరమైందని అన్నారు. తలసేమియాను వారసత్వంగాపొందిన రక్త రుగ్మత తల్లిదండ్రుల నుంచి శిశువుకు బదిలీ చేయబడుతుందన్నారు. ఇది శరీరంలో హిమోగ్లోబిన్ మొత్తాన్ని తగ్గిస్తుందన్నారు. తలసేమియా రోగులకు తరచుగా వారి పరిస్థితిని క్రమం తప్పకుండా రక్తమార్పిడి అవసరం అవుతుందన్నారు. రక్తమార్పిడి ఆలస్యం అయితే, సకాలంలో ఇవ్వకపోతే, రోగులకు రక్తహీనత తీవ్రమవుతుందన్నారు. అవయవ నష్టం, వృద్ధి, అభివృద్ధి సమస్యలు, ఇన్ఫెక్షన్ల ప్రమాదం పెరగడం, జీవన నాణ్యత సరిగాలేకపోవడం జరుగుతుందన్నారు. ఈ రక్తదాన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సాగర్‌గౌడ్, లత సురేష్ గౌడ్, ఎస్ఎంఆర్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ఏసీఎఫ్ సభ్యులు వినయ్ రెడ్డి, నదీమ్, సుధాకర్, నరేందర్‌బాబు, విజయ్ పద్మ నాభన్, రాధాకృష్ణ, శ్రీకాంత్ సలినోలు, ప్రసాద్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ప్రదీప్, దీనదయాళ్, భాస్కర్ రావు, శశిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మీర్ పేట్ చౌరస్తాలో మమత బెనర్జీ దిష్టిబొమ్మ దహనం

### మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసన






బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 19): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేవైఎం ఆధ్వర్యంలో ఎంఎంసి చౌరస్తాలో వెస్ట్ బెంగాల్లో హిందువుల పై జరుగుతున్న హింసకాండకు నిరసనగా మీర్ పేట్ కూడలి వద్ద మమతా బెనర్జీ దిష్టి బొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. మమత బెనర్జీ మాట్లుడిన అనిచిత హ్యాఖ్యలను ఖండిస్తూ మమత బెనర్జీ డౌన్ డౌన్ అని నినాదాలతో రోడ్డుపై బైఠాయించారు. బిజెపి నాయకులను మీర్ పేట్ పోలీసులు స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు తులసి ముకేష్ ముదిరాజ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కరుణానిధి, జిల్లా నాయకులు కాసిరెడ్డి వెంకట రెడ్డి, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు రాఘవేందర్, సీనియర్ నాయకులు దాస్, గోలి శ్రీనివాసరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, విక్కీ సాగర్, రాజేష్, రఘు, కిషోర్, ప్రదీప్, శశి , ప్రమోద్ , నిఖిల్, మనీష్, మరియు ఇతర బీజేపీ బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈడి కార్యాలయం ముట్టడికి బయలు దేరిన యూత్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్




కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 19): ఏఐసీసీ కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకులపై చార్జీ సీటు వేయడం నిరసిస్తూ ఈడి కార్యాలయాన్ని యూత్ కాంగ్రెస్ నాయకులు ముట్టడించారు. జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయబాను, రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్‌రెడ్డి, ఆదేశాల మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌడపు వెంకటేష్ ఆధ్వర్యంలో ఈడీ కార్యాలయాన్ని ముట్టడికి బయలు చేరి వెళ్లారు. కార్యక్రమంలో రాష్ట్ర ఇంచార్జీ సయ్యద్ ఖలీద్, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ సుభాన్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, ఫయాజ్, నవీన్, అనిల్, తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం: ఏఈ వేణుగోపాల్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 19): కందుకూరు మండలంలోని 132 కేవీ నుండి నూతన సబ్‌స్టేషన్లకు వైరు వేయుట పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్‌రెడ్డి శనివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మండలంలోని అన్ని సబ్‌స్టేషన్లలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలోని రైతులు, వర్తక, వాణిజ్య, వినియోగ దారులు గమనించి సహకరించాలని ఏఈ కోరారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

### బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 19): బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోత్ రాజు నాయక్ తెలిపారు.శనివారం మండల కేంద్రంలో చేలో వరంగల్ గోడ పత్రికను విడుదల చేశారు.ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవ దివోత్సవం సందర్భంగా అత్యంత ఘనంగా నిర్వహించే చలో వరంగల్ ఇంటికి ఒక్కరూ తరలిరావాని అన్నారు.ఈ నెల 27న వరంగల్‌లో జరిగే రజతోత్సవ సభకు ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. రజతోత్సవం సభ విజయవంతం చేయాలని కోరారు. 27 వ తేదీ ఉదయం ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జండా ఆవిష్కరణ చేసుకొని వరంగల్ సభకు ఉదయం 9.00 గంటల వరకు మండల కేంద్రం చేరుకొని అందరం కలిసి సభను విజయవంతం చేద్దామని అన్నారు.

ఈ కార్యక్రమంలో హన్మగళ్ల చంద్రయ్య కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, పాండు యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మునగాపాటి నవీన్, వీరా నాయక్,గుత్తి పాండు, మోతీలాల్, నర్సింగ్ పటేల్ ,సురేష్,కృష్ణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఈడీ కార్యాలయం ముట్టడించిన యూత్ కాంగ్రెస్ నాయకులు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 19): ఐవైసి జాతీయ అధ్యక్షులు ఉదయభాను, రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజు గొల్లూరి శనివారం రాష్ట్ర ఈడి కార్యాలయం ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం నియంతల ప్రవర్తిస్తూ ప్రశ్నించే వారిని అణిచివేతకు గురిచేస్తూది వారి బ్రహ్మాస్త్రాలైనటువంటి ఈడి సిబిఐ లాంటి సంస్థలను వాడుకొని సోనియాగాంధీ, రాహుల్ గాంధీల పై అన్యాయంగా చార్జి సీటు వేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈడి ఆఫీస్ ముట్టడి కార్యక్రమం శాంతియుతంగా చేపడితే పోలీసులు మమ్మల్ని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించడం భావ్యం కాదు అని ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సయ్యద్ ఖలీద్ తెలంగాణ జనరల్ సెక్రటరీ రవికాంత్ గౌడ్, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్ , పరమేష్, మెదక్ మండలాధ్యక్షుడు పవన్, నర్సింగ్, వరుణ్ సుధాకర్, శ్రీశైలం, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 19): తెలంగాణ రాష్ట్రంలో విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ప్రస్తుత విద్యా సంవత్సరం పూర్తి కాకుండానే కార్పొరేట్ స్కూల్‌లలో వచ్చే విద్యాసంవత్సరానికి గాను ముందస్తు అడ్మీషన్లను ఇస్తుండటం విడ్డూరకరమైన విషయమని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్‌నాయక్ శనివారం మీడియాకు ఇచ్చిన ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా కొన్ని కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు ముందస్తుగా అడ్మీషన్లు ఇస్తున్నామని భ హిరంగంగా చెపుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రకటనలో ఆరోపించారు. విద్యను సంతలో బొమ్మలా మార్చిన కార్పోరేట్ సంస్థలు ఫీజులు, యూనిఫామ్, పుస్తకాల పేరుతో విద్యార్థుల తల్లితండ్రులను దోచుకుంటున్నాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేఖంగా కొనసాగుతున్న, వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# విద్యాసేవలు భావితరాలకు మార్గదర్శకం

- ◆ డీఈవో విజయకుమారి
- ◆ ఎంఈఓ శశిధర్ పదవీ విరమణ - ఘన సన్మానం
- ◆ చీర్యాల జయమోహన్ గార్డెన్స్ వేదికగా విద్యావేత్తల అభినందన వేదిక

**కీసర, మేజర్ న్యూస్,(ఏప్రిల్ 19):** కీసర మండల పరిధిలోని చీర్యాల చౌరస్తా సమీపంలో ఉన్న జయమోహన్ గార్డెన్స్ వేదికగా శనివారం నిర్వహించిన పదవీ విరమణ సభ ఘనంగా జరిగింది. మండల విద్యాధికారి మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా విశేష సేవలందించిన గుడాల శశిధర్ కు విద్యావేత్తల సమక్షంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు కె. రవిచంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గౌరవ అతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి ఐ. విజయకుమారి మాట్లాడుతూ,..."విద్యా రంగంలో విధివిధానాలకు అనుగుణంగా సేవలందించిన ఎంఈఓ గుడాల శశిధర్ మాదిరిగా పని చేయడం అనేది ప్రతి విద్యా అధికారి లక్ష్యంగా పెట్టుకోవాలి. సేవాస్ఫూర్తితో విద్యను నిర్మించిన వారు భవిష్యత్ తరాలకు మార్గదర్శకులవుతారు," అని ఆమె తెలిపారు. విశిష్ట అతిథిగా మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డి పాల్గొని, పదవీ విరమణ పొందినవారి సేవలను అభినందించారు. విద్యా వేదికపై తనదైన ముద్ర వేసిన వ్యక్తులకు ఈరోజు విద్యా సమాజం ఘనంగా వీడ్కోలు పలుకుతుందన్నా ఆయన అన్నారు. అతిథులుగా హాజరైన ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానంద గౌడ్, టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. వెంకటేశ్వర్లు, తదితరులు ఎంఈఓ గారి సేవలను కొనియాడారు. జిల్లా నలుమూలల నుండి హాజరైన బి. వెంకటేశ్వర్లు, సుధాకర్ రెడ్డి, రామ్ రెడ్డి, మురళీకృష్ణ, రమేష్ రెడ్డి, శ్రీధర్, వెంకటరామిరెడ్డి, రాజు, నవీన్, రాజ్‌కుమార్ తదితరులు పదవీ విరమణ పొందిన అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సభ ముగింపు సందర్భంగా ఘన సన్మానం నిర్వహించి, స్మృతిచిహ్నాలు అందజేశారు. విద్యారంగంలో వారు అందించిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని సభా నాయకులు పేర్కొన్నారు.



# అంబేద్కర్ విగ్రహ దిమ్మ తొలగింపు కలకలం

**కీసర,మేజర్ న్యూస్:**

## చీర్యాలలో ఉద్రిక్తత.. వివిధ సంఘాల ఆందోళన



కీసర మండలంలోని చీర్యాల గ్రామంలో రాజ్యాంగ శిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని స్థాపించేందుకు ఏర్పాటు చేసిన దిమ్మను అధికారులు రాత్రివేళ తొలగించడంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోని వై జంక్షన్ వద్ద ఏప్రిల్ 16న మధ్యాహ్నం 12:30 గంటలకు రోడ్డుకు ఆటంకం కలగని విధంగా గుంత తవ్వి దిమ్మ నిర్మించారు. ఈ నేపథ్యంలో కొంతమంది రాజకీయ ప్రేరణతో ఫిర్యాదు చేయగా, సంఘ సభ్యులు దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వివరాలు వెల్లడించి సహకరించాలని కోరారు. కమిషనర్ కూడా విచారించి తరువాత సహకరిస్తానని హామీ ఇచ్చారు. అయితే, ఎటువంటి సమాచారం లేకుండా శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో అధికారులు నిర్మించిన దిమ్మను పూర్తిగా తొలగించడంతో గ్రామస్థులు, అంబేద్కర్ సంఘాలు, ఇతర సామాజిక సంస్థలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశాయి. విగ్రహ దిమ్మ తొలగింపును డాక్టర్ అంబేద్కర్ గారి అవమానంగా అభివర్ణించిన సంఘాలు, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించాయి. యథాస్థితికి తక్షణమే దిమ్మను పునఃనిర్మించాలని, విగ్రహం ఏర్పాటు ప్రక్రియను కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, బక్కని కుమార్, కంచెమీది సంతోష్, శీలం మల్లేష్, బత్తుల అంజి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు గోనే సంచుల సరఫరా చెయ్యాలి.. ..

**దోమ, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 19):**

- ◆ బీఆర్ఎస్ నాయకులు
- ◆ జీపీ కోక వరి కొనుగోలుకేంద్రం పెట్టాలి
- ◆ వడ గండ్లు...వర్షాలతో ముప్పు
- ◆ తూకంలో తరుగు,తాలు తీయొద్దు దొడ్డు రకం కు బోనస్ ఇవ్వాలి

వడ గండ్ల వాన తో వరి ధాన్యం రైతులకు నష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని దోమ మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కోరారు. శనివారం దోమ మండల బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గోనే సంచుల సరఫరా లేక కళ్లాలోనే వరి ధాన్యం కుప్ప లతో గడుపు తున్న పలువురు రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా దోమ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశం లో రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ బి.లక్ష్మయ్య పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్,వైస్ ఎంపీపీ మల్లేశం,సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె. రాజిరెడ్డి,పిఏసి ఎస్ మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు సలీం పార్టీ యువజన విభాగం నాయకులు మంచేందర్ రెడ్డి, శశి దర్ రెడ్డి,బుగ్గ రాములు లు పాల్గొని రబి సీజన్లో వరి ధాన్యం రైతులకు ఏర్పడబోయే ఇబ్బందులు వివరించారు. వరి కోతలు ప్రారంభం అయ్యి పదిహేను రోజులు అయినా ఇంకా అన్ని గ్రామపంచాయతీ లలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని ఇప్పటికే వరి కోతలు పూర్తి అయ్యి ధాన్యం కళ్లాలోనే ఉన్న ధాన్యం కు కాళీ సంచుల సరఫరా చేయలేదని తెలిపారు. రోజు రోజుకు వాతావరణం లో మార్పులు అయ్యి వర్షాలు వడగాండ్లు పడుతుండడము వల్ల రైతుల్లో భయందోళనలు నెలకొంటున్నాయి అని పంట కొస్తే కనీసం ధాన్యం నింపడానికి కాళీ బస్తాలు కూడా సకాలం లో ఈ ప్రభుత్వం సరఫరా చేస్తుంది అన్న నమ్మకం రైతుల్లో లేదని పేర్కొన్నారు. కవలం అధికార పార్టీ వారికి మాత్రమే సమాచారం ఇస్తే ఊరుకునేది లేదని రాజకీయ ముసుగులో రైతులకు నష్టం చేస్తే ఊరుకునేది లేదని బీ ఆర్ ఎస్ నాయకులు హెచ్చరించారు.



# మృతురాలు కుటుంబనికి ఆర్థిక సహాయం....

**దోమ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19):** దోమ మండల పరిధిలో ని బొంపల్లి గ్రామం లో దళిత కుటుంబల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి200 రూపాయలచొప్పున మొత్తం 16000 రూపాయల ఆర్థిక సహాయం అందిచడం జరిగింది. ఈ కార్యక్రమం లో బొంపల్లి మాజీ ఎంపీటీసీ రాములు, రామన్న మాదిగ, డి. వెంకటేష్, టి. శ్రీనివాస్, మల్లేష్, రాములు, కె. నర్సిములు, కోళ్ల. నర్సిములు, పి. మహేష్, కృష్ణ, ఆనందం, కె. అశోక్, అనంతయ్య, తదితరులు గ్రామస్తులు అంబేద్కర్ యువజన సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ఎఫ్ సి నగర్ లో ఇందిరమ్మ కమిటీ సమావేశాన్ని అడ్డుకున్న ముత్యాలు యాదవ్



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 19):** ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్ సి నగర్ నిర్వహించిన లో ఇందిరమ్మ కమిటీ సమావేశం రసాభాసగా మారింది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సమావేశం నిర్వహించడం పట్ల మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ ను ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్ నిలదీశారు. దీంతో సమావేశాన్ని కమిషనర్ రద్దు చేశారు.

# విరుచుకుపడిన గాలి... భారీ వర్షం

## విరిగిన చెట్లు.. నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు.. ఇబ్బందులు పడ్డ కాలనీవాసులు

**కోటపల్లి మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 19 ):** కోటపల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో శనివారం బీభత్సమైన మెరుపులతో కూడిన గాలి.. భారీ వర్షానికి కోటపల్లి మండల కేంద్రంలో భారీ గాలికి రేకులు విరిగి పడగా.. విద్యుత్తు స్తంభాలు సైతం ఓ ఇంటిపై పడడంతో బండలు విరిగి పోయినాయి. బస్టాండ్ ప్రాంతంలో డబ్బాపై భారీ చెట్టు విరిగి తీవ్ర నష్టాన్ని గురిచేసింది. కుమ్మరి గల్లి లో వర్షపు నీరు ఇండ్లలోకి చేరింది దీంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. మోరి లలో చెత్త పేరుకపోవడంతో సాఫీగా నీరు ముందుకు పోకపోవడంతో ఇళ్ళలోకి నీరు పెద్ద ఎత్తున చేరిందని కాలనీవాసులు అంటున్నారు.



కోటపల్లిలో వర్షపు నీటితో సముద్రంలో మారిన ఇండ్లు







కోట్పల్లిలో నేలకొరిగిన విద్యుత్ స్తంభం భారీ గాలికి లేచిపోయిన రేకులు కుమ్మరి కాలనీలో వర్షపు నీరు

# షాద్ నగర్‌లో వీడిన హత్య కేసు మిస్టరీ

**-లెవెల్ విన్నర్స్ క్యాసినో ఆన్లైన్ బెట్టింగ్ నేపథ్యంలో హత్య -జై బాలయ్య పచ్చబొట్టు" హత్య కేసులో పోలీసుల పురోగతి**

**-మీడియా సమావేశంలో ఇంచార్జ్ డీసీపీ సీహెచ్ శ్రీనివాస్ వెల్లడి -ఆరంఘర్ వద్ద నేరస్తుడిని అదుపులోకి తీసుకున్న షాద్ నగర్ పోలీసులు**

**-సుపారి హత్య కేసులో ఒకరు అరెస్ట్ - ఒక కారు 3 సెల్ ఫోన్లు స్వాధీనం -షాద్ నగర్ పట్టణ సిఐ విజయ్ కుమార్ నేతృత్వంలో కేసు దర్యాప్తు**



శంషాబాద్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19) : షాద్ నగర్ లో లెవెల్ విన్నర్స్ క్యాసినో ఆన్లైన్ బెట్టింగ్ నేపథ్యంలో ఓ వ్యక్తిని సుపారి ఇచ్చి మరి దారుణంగా పొడిచి హత్య చేశారు. హత్యకు గురైన వ్యక్తి చేతిపై "జై బాలయ్య అనే పచ్చబొట్టు" తప్ప ఇతర వివరాలు కనిపించలేదు. ఈ కేసును సవాలుగా స్వీకరించిన షాద్ నగర్ పోలీసులు అనతి కాలంలోనే కేసు మిస్టరీని ఛేదించి ఫలితం రాబట్టారు. ఈ సుపరి హత్య కేసులో ఒక వ్యక్తిని అరెస్టు చేసి ఒక కారు మూడు మొబైల్స్ ఫోన్లను సీజ్ చేశారు. శనివారం శంషాబాద్ ఇంచార్జ్ డిసిపి సిహెచ్ శ్రీనివాస్ షాద్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసు వివరాలను వెల్లడించారు. లెవెల్ విన్నర్స్ ఆన్లైన్ బెట్టింగ్ నేపథ్యంలో ఏప్రిల్ 12వ తేదీన లింగారెడ్డిగూడెం శివారులో ఎంఎస్ఎన్ కంపెనీ సమీపంలో ఎన్హెచ్ 44 రోడ్డు పక్కన ఖాళీ స్థలంలో గుర్తుతెలియని దాదాపు 30 సంవత్సరాల యువకుడు హత్యకు గురై ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. సదరు వ్యక్తి గొంతు కోసి కడుపులో కత్తిపోట్లతో దారుణంగా పొడిచి చంపారు. అతడి చేతి పై జై బాలయ్య అనే పచ్చబొట్టు ఉండడంతో కేసులో ప్రధానంగా సంచలనం రేకెత్తించింది. క్రైమ్ నెంబర్ 395/ 2025 అండర్ సెక్షన్ 103 బిఎన్ఎస్ ప్రకారం పట్టణ సీఐ విజయ్ కుమార్ నేతృత్వంలో కేసు నమోదు చేశారు. గుర్తుతెలియని వ్యక్తి కాబట్టి పంచాయతీ కార్యదర్శి బుద్ధ ప్రవీణ్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

ఆన్లైన్ బెట్టింగ్ నేపథ్యంలో కిలారి సాయి రాహుల్ (23) హత్యకు గురైనట్లు పోలీసులు నిర్ధారించారు. ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు పరిధిలోని చిన్నదేవుల పురం గ్రామానికి చెందిన సాయి రాహుల్ అతడి స్నేహితుడు అదే గ్రామానికి చెందిన శాఖమూరి వెంకటేష్ ప్రధాన సూత్రధారి. విన్నర్స్ ఆన్లైన్ క్యాసినో అనే ఆన్లైన్ బెట్టింగ్ ఆటను సాయి రాహుల్ కు చూపించి ఆడమని ప్రోత్సహిస్తాడు. 15 లక్షల రూపాయల వరకు రాహుల్ బెట్టింగ్లు కోల్పోతాడనీ పోలీసులు వెల్లడించారు. అయితే వెంకటేష్ తన వద్ద ఉన్న 3 లక్షల రూపాయలతో మళ్లీ బెట్టింగ్ ఆడగా ఓడిపోతాడని తెలిపారు. ఇట్టి డబ్బులు విషయంలో వెంకటేష్ సాయి రాహుల్ మధ్య ఘర్షణ జరుగుతుందనీ మృతుడు మీ డబ్బుల విషయమై ఇవ్వనని తేల్చి చెప్పగా సూరారం లో తన స్నేహితుడైన కార్ డ్రైవర్ సహాయంతో సాయి రాహుల్ ను చంపేందుకు కుత్బుల్లాపూర్ లో కత్తులు కొనుగోలు చేశారనీ వివరించారు. ఏప్రిల్ 12వ తేదీన రాత్రి పదిన్నర గంటల సమయంలో సాయి రాహుల్ను లింగారెడ్డిగూడెం నిర్మాణ ప్రదేశానికి పిలిపించి అందరూ కలిసి మద్యం సేవించి రాహుల్ ను కత్తితో మెడపై కోసి కడుపులో చాతిలో పొడిచి దారుణంగా హత్య చేసి శవాన్ని అక్కడే పడేసి వెళ్లారని పోలీసులకు తెలిపారు. అద్దెకు తీసుకొచ్చిన కారు ఇతర బైక్ పై అందరూ ఎక్కడికి వారు అక్కడికి వెళ్లిపోయారు. నేరస్తులు బహదూర్ పల్లి గండిమైసమ్మ వద్ద ఉన్న సదరు వ్యక్తి వద్ద రాత్రికి ఆశ్రయం పొంది అక్కడి నుండి పారిపోయినట్లు తెలిపారు. ఇందులో 50 వేల రూపాయల చొప్పున ఇద్దరికీ ఇచ్చి ఆ తర్వాత రెండు లక్షల రూపాయలు ఇస్తానని వెంకటేష్ ఒప్పుకున్నాడు. అదేవిధంగా నేరస్తులకు 15 వేల రూపాయలు ఇచ్చేశారు. కేసు చేదించిన విధానాన్ని ఇన్చార్జి డిసిపి సిహెచ్ శ్రీనివాస్ మీడియాకు వెల్లడించారు. ఆరాంఘర్ చౌరస్తా వద్ద షాద్ నగర్ పట్టణ సీఐ విజయ్ కుమార్ నేతృత్వంలో డిఐ వెంకటేశ్వర్లు ఎస్సై శరత్ తదితర సిబ్బంది కేసును పరిశోధించి ఫలితం సాధించినట్లు తెలిపారు. అడిషనల్ డిసిపి కె రామ్ కుమార్ ఇంచార్జ్ ఏసిపి హుస్సేన్ నాయుడు టెక్నికల్ సీఐ సంజయ్ కుమార్ అదేవిధంగా ఎస్ ఓ టి తదితర విభాగాల అధికారుల బృందం కేసు పురోగతికి సహకరించినట్లు అధికారి తెలిపారు వీరికి తగిన రివార్డులను కూడా పై అధికారులతో ఇప్పించడం జరుగుతుందని తెలిపారు.

# సిఎం సహాయనిధి పేదల పాలిట వరం

## మాజీ కౌన్సిలర్ బాదావత్ రవినాయక్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 19): సిఎం సహాయనిధి పేదల పాలిట వరమని మాజీ కౌన్సిలర్ బాదావత్ రవినాయక్ అన్నారు. శనివారం తుక్కగూడ మున్సిపల్ కేంద్రంలో హర్షగూడ కు చెందిన జయమ్మ భర్తలకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హర్షగూడకు చెందిన జయమ్మ అనారోగ్యంతో బాధపడుతు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. ఆర్థిక ఇబ్బందులకు గురికావడంతో స్థానిక మాజీ కౌన్సిలర్‌ను ఆశయించగా మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి చొరువాతో సిఎం రిలీఫ్ ఫండ్‌ను అందించారు. తుక్కుగూడలో 36 వేల చెక్కును లబ్ధిదారకుల అందజేశారు.

# అంబేద్కర్‌ను అవమానపరిచిన అఘోరి పై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19 )భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పైన, భారత రాజ్యాంగ చట్టాలను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన అఘోరి అల్లూరి శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని శనివారం ఆమనగల్లు సీఐ జానకిరామ్ రెడ్డి కి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వగ్గు మహేష్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ప్రజల మనోభావాలను కించచపరిచేలా వ్యాఖ్యలు చేసిన ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ఆయన చేతిలో మోసపోయిన మహిళలకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు రమేష్, బాలు, శ్రీశైలం అల్లాజి జంగయ్య విజయ్ అల్లాజి గిరి కుమార్ అయోధ్య నరసింహ మహేష్ తరుణ్ భరత్ ప్రశాంత్ బాల్రాజ్ శ్రీకాంత్ జనార్ధన్ రాములు సుదర్శన్ మహేష్ పాల్గొన్నారు.

# తుర్కయంజాల్‌లో కూల్చివేతలు జరిపిన హైడ్రా అధికారులు

**- తుర్కయంజాల్ లో అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన హైడ్రా అధికారులు - హర్షం వ్యక్తం చేసిన శ్రీరంగాపురం కాలనీ వాసులు**





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఏప్రిల్ 19) :తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగాపురం కాలనీ లో ఆక్రమణలకు గురైన రోడ్డులో శనివారం హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు.మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ రంగాపురం కాలనీ సర్వే నంబర్ 213, 214 ,215 ,216 లలో ఉన్న కాలనీకి సంబంధించిన రోడ్డును కొందరు వ్యక్తులు అక్రమంగా 2023 సంవత్సరంలో ప్రహరీ గోడ నిర్మించి రాకపోకలను నిలిపివేశారు.శ్రీరంగాపురం, సుందరయ్య కాలనీ, లక్ష్మీ నగర్, ఆపిల్ ఎవెన్యూ, ఇందిరమ్మ కాలనీ, పోచమ్మ బస్తి కాలనీలకు ఈ రోడ్డు ప్రధాన రహదారి కావడంతో కాలనీవాసులు రాకపోకలు చేపట్టేందుకు తీవ్ర ఇబ్బందిగా మారింది.ఈ విషయమై కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కాలనీవాసుల రోడ్డు సమస్యకు తుర్కయంజాల్ బిజెపి శాఖ నాయకులతో పాటు స్థానికంగా ఉండే నాయకులు మద్దతుగా నిలిచి నిరసన చేపట్టారు.కాలనీవాసుల ఫిర్యాదుల మేరకు స్పందించిన హైడ్రా అధికారులు రంగంలోకి దిగి కూల్చివేతలు చేపట్టడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కాలనీవాసులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసి శ్రీరంగాపురం కాలనీలో రోడ్డును వెంటనే నిర్మించాలని వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంగం సభ్యులు బోసుపల్లి ప్రతాప్,గుండ్లపల్లి ధనరాజ్, బిజెపి ఎస్సీ మోర్చా కోశాధికారి బచ్చిగల్ల రమేష్, కందాల బలదేవ్ రెడ్డి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్ కళ్యాణ్ నాయక్,శారద, కాలనీవాసులు ముత్యాలమ్మ, పాల్గొన్నారు.

# విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

## పదవి విరమణ పొందిన ఇమ్మడి సుందరం జెర్మియాకు ఘనంగా వీడ్కోలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 19) : ఉపాధ్యాయులు సమాజంలో ఎల్లప్పుడూ పూజింపబడతారని, అలాంటి వృత్తిలో ఉండి ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది పదవి విరమణ పొందుతున్న ఉపాధ్యాయుల జన్మ ధన్యమని తలకొండపల్లి మండల విద్యాధికారి చాంప్లా నాయక్ అన్నారు. శనివారం తలకొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి పదవి విరమణ పొందుతున్న ఇమ్మడి సుందరం జార్మియని తోటి ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా శాలువలు పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పదవికే పదవి విరమణ గాని వయసుకు కాదని ఆయన అన్నారు. పదవి విరమణ పొందిన సుందరం జార్మియా ఆయన శేష జీవితం మంచి ఆరోగ్యంతో సాగాలని భగవంతుని ప్రార్థించారు. అదేవిధంగా నిరుపేద విద్యార్థులకు ఉచితంగా చదువులు చెప్పి తోడ్పాటు అందించాలని ఆశించారు. సమాజంలో ఉపాధ్యాయుల వృత్తి చాలా పవిత్రమైనదని విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేదే తరగతి గది... ఉపాధ్యాయుడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు ఎంఈఓ పాండు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ లక్ష్మి, ఉపాధ్యాయులు విష్ణుమూర్తి, రాజేశ్వర్ రెడ్డి, క్రాంతి కుమార్, విజయశ్రీ, అభి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

### ఐఎన్టీఎస్ఓ పరీక్షల్లో హైదర్‌షాకోట్ శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 19): ఇటీవల జరిగిన ఐఎన్‌టీఎస్ఓ లెవల్-2 పరీక్షలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. ఇందులో భాగంగా మొత్తం 244 మంది విద్యార్థులు ఎంపిక కాగా అందులో భాగంగా గ్రాండ్ ప్రైజ్-1, మొదటి బహుమతి -1, రెండవ బహుమతి, మూడవ బహుమతి 3, నాల్గవ బహుమతి 3, ఐదవ బహుమతి 2, వీటితో పాటు గోల్డ్ మెడల్స్, సర్టిఫికేట్లు, మెరిట్ సర్టిఫికేట్లు, స్పెషల్ బహుమతులు మొత్తం 244 మంది విద్యార్థులు సాధించారు. ఇలా జాతీయ స్థాయిలో గెలుచుకోవడం చాలా గొప్ప విషయమని పాఠశాల ప్రిన్సిపల్ అనీస్ సుల్తానా వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శ్రీ చైతన్య పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు అవకాశం కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడంలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ఐ అనిత, కో ఆర్డినేటర్ సుగుణాకర్, అకాడమీ ప్రిన్సిపల్ రహీం, డీన్ వంశీధర్‌రెడ్డి, ఇంచార్జులు శేఖర్, రాంప్రసాద్, రాంచందర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ క్లినిక్‌పై వైద్య ఆరోగ్య శాఖ వేటు.....!

## మల్లాపూర్‌లో లక్ష్మీ వెంకటేశ్వర పోలీ క్లినిక్ సీజ్

## నిభందనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవు: డిఎం హెచ్‌ఓ డాక్టర్. సీ ఉమా గౌరీ




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఏప్రిల్,19):**
ప్రభుత్వ నిబంధనలను పక్కన పెట్టి అక్రమంగా నడుస్తున్న ప్రైవేట్ వైద్య సదుపాయంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. సి. ఉమా గౌరీ శనివారం ఆకస్మిక తనిఖీ చేసి క్లినిక్‌ను సీజ్ చేశారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్లాపూర్‌లోని లక్ష్మీ వెంకటేశ్వర పోలీ క్లినిక్ అనుమతులు లేకుండానే రోగులకు వైద్య సేవలు అందిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్ ప్రకారం అవసరమైన రిజిస్ట్రేషన్ లేకపోవడం, మౌలిక వసతుల కొరత, అర్హతలేని సిబ్బంది నియామకం వంటి విషయాల్లో క్లినిక్ తీవ్రంగా నిబంధనలు ఉల్లంఘించినట్లు తనిఖీలో వెల్లడి అయ్యింది. దీంతో అధికార వర్గాలు క్లినిక్‌ను తక్షణమే సీజ్ చేశారు.”ప్రజల ఆరోగ్యంతో ఆటలు ఆడితే ఉపేక్షించం!”“ఇలాంటి అక్రమ వైద్య సదుపాయాలు ప్రజల ఆరోగ్యాన్ని తీవ్ర ప్రమాదంలోకి నెట్టుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు. ప్రజల ప్రాణాలను రక్షించేందుకు తప్పని సరిగా ఇలాంటి నిబంధనల ఉల్లంఘనలపై గట్టి చర్యలు తీసుకుంటాం,” అని డా. ఉమా గౌరీ హెచ్చరించారు.

# మేకల మందపై కుక్కల దాడితో మేకలన్నీ మృత్యువాత

**దోమ మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 19):**



మేకల మందపై కుక్కలు దాడి చేయడం తో మేకలన్నీ మృతి చెందిన ఘటన దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో చోటుచేసుకుంది. భాదితుడు మోత్కూర్ గ్రామ వాసి జీడి అంజిలయ్య తెలిపిన వివరాల ప్రకారం శనివారం నాడు సుమారు ఉదయం 10 గంటల ప్రాంతంలో తన పొలం దగ్గర ఎవరూ లేని సమయాన షెడ్డు లో ఉన్న 15 నుండి 20 మేకలపై కుక్కలు షెడ్డు లోకి చొరబడి దాడి చేసి కరిచి చంపాయని అంజిలయ్య వాపోయాడు.తను ఉదయం 6 గంటలకు పొలానికి వెళ్ళినప్పుడు బాగానే ఉన్నాయని తర్వాత తను ఉపాధి హామీ కూలీ పనికి వెళ్ళి వచ్చేవరకే ఈ ఘోరం జరిగిందని,సుమారు లక్ష రూపాయల పైగానే తనకు నష్టం జరిగిందని,తనకు మేకలే జీవనాధారంగా ఉండేవని కావున దయచేసి ప్రభుత్వం గానీ,అధికారులు గానీ తనని ఆదుకోవాలని కన్నీరుమున్నీరయ్యాడు.

# వరంగల్ సభను విజయవంతం చేద్దాం

## వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**కోటపల్లి మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 19 ):**
ఈనెల 27న వరంగల్లో జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పిలుపునిచ్చారు. శనివారం కోటపల్లి మండలం లోని మైటీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

మాట్లాడుతూ.. వరంగల్లో నిర్వహించే సభను విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా ముందుకు రావాలని ఆయన కోరారు.
వరంగల్ సభకు వచ్చేందుకు ప్రజలు స్వచ్ఛందంగా సిద్ధమయ్యారని అన్నారు. 27న నిర్వహించే సభలో కేసీఆర్ ఏం మాట్లాడుతూరో నని ప్రజలు వీక్షించేందుకు ఆసక్తిగా ఉన్నారని గుర్తు చేశారు. పార్టీని వీడకుండా పార్టీ ప్రతిష్టత కోసం పనిచేస్తున్న ప్రతి నాయకుడిని గుర్తుంచుకొని భవిష్యత్తులో మంచి గుర్తింపును ఇస్తుందని అన్నారు.
పార్టీ మండల అధ్యక్షుడి బాధ్యతలు అనిల్ కే శనివారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో భాగంగా కోటిపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా అనిల్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. తమపై నమ్మకంతో బాధ్యతలు ఇవ్వడం సంతోషం అని, మరింత కష్టపడి పార్టీ ప్రతిష్టతకు పనిచేస్తానని అన్నారు. ఉపాధ్యక్షులుగా గౌరీ శంకర్, మల్లేశం, జనరల్ సెక్రెటరీగా హుస్సేన్, మధుసూదన్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులుగా హాజీ మస్తాన్, బీసీ సెల్ అధ్యక్షులుగా గొడ్డలి మల్లయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా లక్ష్మయ్య, టిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా ఉమాదేవి, ఎస్టీ సెల్ అధ్యక్షులు బాబు నాయక్, ప్రధాన కార్యదర్శి ఎల్లా గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు కొండల్ రెడ్డి, ఉపాధ్యక్షులు వీరేశం, జనరల్ సెక్రటరీగా పురుషోత్తం, సోషల్ మీడియా అధ్యక్షులు ప్రవీణ్ ని నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్ మహేందర్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ దశరథ్ గౌడ్, సర్పంచులు ఎంపిటిసిలు, గ్రామ కమిటీ అధ్యక్షులు పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన కార్యకర్తలు అభిమానులు

# రన్ ఫర్ జీసస్-2025 విజయవంతం

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 19):**




ఆరాధన టీవి సౌజన్యంతో ఘట్ కేసర్ పాస్టర్స్ ఫెలోషిప్ (%PCWAGM%) ఆధ్వర్యములో శనివారం ఉదయం ఆరు నుండి 11 గంటల వరకు రన్ ఫర్ జీసస్-2025 కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఘట్‌కేసర్ గాస్పుల్ లోకల్ చర్చ్ వద్ద బిషప్ విల్సన్ సింగం, స్థానిక మాజీ కౌన్సిలర్ ఆంజనేయ గౌడ్ జెండా ఊపి రన్ ఫర్ జీసస్ ర్యాలీ ప్రారంభించారు. ఘట్ కేసర్ లో ప్రారంభమైన ఈ ర్యాలీ రాజీవ్ గృహకల్ప, అన్నోజిగూడ, జోడిమెట్ల, చౌదరి గూడ, నారపల్లి, పోచారం, సింగపూర్ టౌన్ షిప్ మీదుగా ఎమెరాల్డ్ హైట్స్ వద్ద గల క్రీస్తు జ్ఞాన మందిరం వరకు రన్ ఫర్ జీసస్ అనే నినాదాలతో హోరెత్తించారు. యేసు క్రీస్తు మరణ పునరుత్థానాలను, గుడ్ ఫ్రైడే ఈస్టర్ పర్వదినాల ప్రాముఖ్యతను పాస్టర్లు వివరించారు. రన్ ఫర్ జీసస్ కార్యక్రమం శాంతియుతంగా విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో క్రైస్తవ నాయకులు కృపానిధి, కాపు కుమార్, సురేందర్ పాల్, ప్రభాకర్, డేవిడ్ సన్, జాషువా, జీవన్, నక్షత్రమ్మ విక్టర్ ఇమ్మానుయేల్, యూత్ వింగ్ నాయకులు డేవిడ్ లివింగ్ స్టన్, అభిషేక్ తదితర నాయకులు, పాస్టర్లు, వందలాదిమంది క్రైస్తవులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఘట్ కేసర్, పోచారం పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# కష్ట సుఖాల్లో పాలుపంచుకోవడమే స్పీకర్ లక్ష్యం



**మర్పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19):**
కష్టసుఖాల్లో పాలు పంచుకోవడమే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం ముగ్గురు మరణించడంతో స్పీకర్ జి. ప్రసాద్ కుమార్, పూలతో శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబాలను పరామర్శించారు.మర్పల్లి మండల కేంద్రంలో శనివారం నాడు హిందూ, ముస్లిం, క్రైస్తవ కుటుంబాలకు చెందిన వారు మృతి చెందడంతో స్పీకర్ ప్రసాద్ కుమార్ వారి, వారి కుటుంబాలను పరామర్శించారు.జ్యోశేఫ్, కుమారుడు చింటూ యువకుడు మృతిచెందడం అందరి మనస్సులను కలచివేసింది. కె.మోహన్ రెడ్డి మాతృమూర్తి, బైలర్ గరీబ్, మాతృ మూరిత ఆలా ఓకే రోజు ముగ్గురు మరణించడంతో స్పీకర్ వారి వారి కుటుంబాలను పరామర్శించారు.కష్టంలో, సుఖంలో పేదల వెన్నంటే ఉండడం స్పీకర్ కున్న సుగుణమని రాములు యాదవ్ పేర్కొన్నారు.

## తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో గర్భిణీలకు పోషకహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఐసిడిస్ సూపర్ వైజర్ మంజుల....

**దౌల్తాబాద్, మేజర్ న్యూస్(ఏప్రిల్ 19):**



మండలం లోని తిమ్మారెడ్డిపల్లి గ్రామం లో అంగన్వాడీ కేంద్రం లో గర్భిణీలకు మరియు తల్లులకు పోషకహారం పై అవగహన కల్పించారు. అదే విదంగా గర్భిణీలకు శ్రీమంతలు పిల్లలకు అన్న ప్రసన్న అక్షరాభ్యాసం నిర్వహించరు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి పాలతో పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు అన్నారు. తల్లిపాలు పిల్లలకు ఎంతో ముఖ్యమన్నారు.ఈ కార్యక్రమం లో ఐసిడిస్ సూపర్ వైజర్ మంజుల హెచ్ఎమ్ పరుశురాం. పంచాయతీ సెక్రటరీ నిర్మల ఏఎన్ఎమ్ మంగమ్మ. ఆశ వర్కర్స్ అంగన్వాడీ టీచర్స్ గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూభారతి

## ధరణి పోర్టల్లో రైతులకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు..... ఎమ్మెల్యే కాలే యాదయ్య, : జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి









శంకర్పల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19) భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి 2025 ని తీసుకువచ్చిందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. శనివారం రోజున శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని రామంతపూర్ గేట్ సమీపంలో గల బద్దం మాణిక్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రైతులకు భూభారతి చట్టం పై అవగాహన సదస్సులో ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి పోర్టల్ 2025 తీసుకు వచ్చిందని ఆయన అన్నారు. గతంలో ధరణి పోర్టల్ లో ప్రజలు భూ సమస్యల విషయంలో చాలా ఇబ్బందులు పడ్డారని ఆయన తెలిపారు. రైతులు వారి భూమి యొక్క రికార్డులు సవరణ కోసం గతంలో ధరణి పోర్టల్ లో అవకాశం ఉండేది కాదని , రికార్డుల తప్పుల సవరణల కోసం రైతులు కోర్టులను ఆశ్రయించే వారని అన్నారు. ఇటువంటి సమస్యలు రైతులు ఎదుర్కోకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి పోర్టల్ ద్వారా రైతుల భూముల రికార్డులు సవరించుకోవచ్చని ఆయన అన్నారు. కొత్తగా ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి పోర్టల్ లో రైతుల రికార్డుల తప్పుల సవరణకు అవకాశం కల్పించడం రైతులకు శుభవార్త అని అన్నారు. గతంలో పెండింగ్లో ఉన్న సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారం ఈ భూభారత చట్టం ద్వారా సమస్య తీరుతుందని అన్నారు. ప్రభుత్వం ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూమికి సంబంధించి సర్వే చేసి భూమి యొక్క కొలతలు, హద్దులువంటి సమగ్ర వివరాలతో భూదార్ కార్డును జారీ చేస్తుందని తెలిపారు. ఇప్పుడు ఎవరైనా భూమి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్న అమ్మేవారు భూమి యొక్క రికార్డుతోపాటు మ్యాపును కూడా జత చేయాల్సి వస్తుందని అన్నారు. భూభారతి పోర్టల్ లో రైతుల హక్కుల యొక్క రికార్డులు పారదర్శకంగా ఉంటాయని అన్నారు. ఎవరైనా భూహక్కుల రికార్డు సర్టిఫైడ్ కాపీ కావాలంటే భూభారతిలో ఉన్న ఫారంలో పది రూపాయలు ఫీజు చెల్లించి దరఖాస్తు చేస్తే, సంబంధిత తాసిల్దార్ సర్టిఫైడ్ కాఫీ జారీ చేస్తారని అన్నారు. ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ గతంలో ధరణి పోర్టల్ ద్వారా రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. వారి యొక్క భూమి రికార్డులు అవకతవకలు ఉంటే, ధరణి పోర్టల్లో రికార్డు సవరణకు అవకాశం ఉండేది కాదని అన్నారు. ఇప్పుడు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి పోర్టల్ లో రైతుల యొక్క రికార్డు సమస్యలు సంబంధిత తాసిల్దార్, ఆర్డిఓ స్థాయిలో పరిష్కారం అవుతాయని అన్నారు. గతంలో కమతం రామిరెడ్డి రెవెన్యూ శాఖ మంత్రిగా పనిచేసే సందర్భంలో పట్టాదారు పాసు పుస్తక కాల విధానాన్ని ప్రారంభించారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఎలాంటి కష్టాలు ఏర్పడకుండా భూభారతి ద్వారా సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యేలా చట్టాలు తీసుకొచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సిన్హా, ఆర్డీవో చంద్రకళ, శంకర్పల్లి తాసిల్దార్ సురేందర్, ఎండిఓ వెంకయ్య గౌడ్, మున్సిపల్ కమిషనర్ యోగేష్, డిప్యూటీ తాసిల్దార్ బాలకృష్ణారెడ్డి, సర్వేయర్ సాయి, ఏఎంసీ వైస్ చైర్మన్ కాశట్టి చంద్రమోహన్, నాయకులు ప్రవీణ్ కుమార్, చంద్రమౌళి, రాజశేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి, అశోక్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# దుబాయిలో హత్యకు గురైన ఇద్దరికి ఎయిర్ కార్గో వద్ద ప్రభుత్వం పక్షాన నివాళులు

- సీఎం రేవంత్ రెడ్డి చొరవతో దుబాయి నుంచి త్వరగా మృతదేహాలు

- మృతుల వారసులకు ఔట్ సోర్సింగ్ లో ఉద్యోగాలు ఇవ్వాలని సీఎం ఆదేశం







శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19) : ఇటీవల దుబాయి లో హత్యకు గురైన నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రానికి చెందిన అష్టపు ప్రేమ్ సాగర్, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దమ్మన్నపేట కు చెందిన స్వర్గం శ్రీనివాస్ ల మృత దేహాలు కలిగిన శవపేటికలు శనివారం ఉదయం హైదరాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్నాయి. దుబాయి లోని సామాజిక సేవకులు గుండెల్లి నర్సింలు ఇండియన్ కాన్సులేట్ అధికారులతో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో, కుటుంబ సభ్యులతో సమన్వయం చేసి మృత దేహాలు తరలింపులో సహకరించారు. హైదరాబాద్ ఎయిర్ కార్గో వద్ద ఎన్నారై అడ్వయిజరీ కమిటీ చైర్మన్ అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి లు ఇద్దరు తెలంగాణ గల్ఫ్ కార్మికుల శవ పేటికలపై ప్రభుత్వం పక్షాన పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై అడ్వయిజరీ కమిటీ సభ్యులు చెన్నమనేని శ్రీనివాస రావు, నంగి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. శవపేటిక లను హైదరాబాద్ నుంచి మృతుల స్వగ్రామాల వరకు రవాణా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత అంబులెన్స్ లు ఏర్పాటు చేయించారు.

# జిల్లేడు గ్రామంలో నీ అంగన్వాడి కేంద్రములో పోషణ అభియాన్ కార్యక్రమం



జిల్లేడు- చౌదరీ గూడెం. మేజర్ న్యూస్:( ఏప్రిల్:20): మండల పరిధిలోని జిల్లేడు గ్రామంలో శనివారం నాడు స్థానిక అంగన్వాడి కేంద్రములో పోషణ అభియాన్ పథకం కింద కార్యక్రమం నిర్వ ఇంచరు.%అ% ఈ కార్యక్రమములో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారాన్ని మాత్రమే అందించాలని సూచించారు. అలాగే చిరు ధాన్యాలు లో విటమిన్ జొన్నలు, రాగులు ఐరన్ క్యాల్షియం విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఆకుకూరలలో కూడా విటమిన్లు మినరల్స్ పుష్కలంగా ఉంటాయి కాబట్టి మీ రు వాటిని రోజు ఆహారం లో తీసుకోవాలని వారు తెలిపారు. ఇవి తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి రోగ నిరోధక శక్తి పెరుగుతుంది కాబట్టి మీ రు వాటిని రోజు ఆహారం లో తీసుకోవాలని ఆయన అన్నారు. మరియు అంగన్వాడి కేంద్రములో పోషణ అందించే బలమృతం పౌడర్ అరు నెలల పిల్లలకు తప్పకుండా ఇస్తే అందులో బిడ్డకు కావాల్సిన పోషక విలువలు పెరుగుతాయని వారు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగని వాడి ఉపాధ్యాయురాలు అనీష్, మాజీ సర్పంచ్ మిధిగద్ద బాబు రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజిత, ఎల్లేశ్వార్. బాలయ్య, మల్లయ్య, బి. ఏల్లేశ్వార్, యాదగిరి. మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎం రిలీఫ్ ఫండ్)ను బాధితుడు దరఖాస్తు పెట్టు కొని ఏడాది గడుస్తున్న ఇప్పటికీ రిలీజ్ కాలేదు

- ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీరు పేద వెంకటయ్య కు మంజూరీ చేయండి.



జిల్లేడు- చౌదరి గూడెం, మేజర్ న్యూస్:( ఏప్రిల్,20): మండల పరిధిలోని గుట్టం పల్లి గ్రామానికి చెందిన ఎస్ సి, లింగాన్ని వెంకటయ్య గత ఏడాది శివరాత్రి రోజున ఉపవాస దీక్ష చేస్తున్న సమయంలో కొంధుర్గు కు వెళ్లి నాడు. అక్కడ పండులు. పులు తీసుకొని వస్తుండగా తుం పల్లి గ్రామం దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. బాధితుడు ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తు కుటుంబాన్ని పోషించేవా రు. ఇతనికి కాళ్ళు చేతులు విరగడంతో షాద్ నగర్ లో నీ బొన్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించుకున్నారు. బాధితుడు సి ఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నారు. ఇతనితో పాటు దరఖాస్తు చేసుకున్న వారికి డబ్బులు వచ్చాయని ఆయన అవేదన వ్యక్తం చేశారు. అతను ప్రైవేటు ఆసుపత్రిలో దాదాపు 3. లక్ష ల రూపాయలు ఖర్చు అయిందని చెప్పి వాపోయారు. బాధితుడు ఇటు కంపెనీకి పోలేక, ఇటు కుటుంబ ము పోసించలేక నాకు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, మన ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకరన్న గారు చొరువ తీసుకొని లింగాన్ని వెంకటయ్య కు సి ఎం రిలీఫ్ ఫండ్ నిధులు వెంటనే ఇప్పించాలని ఆయన కోరారు.

# ఉమర్ ఖాన్ గూడలో గాలివాన బీభత్సం, అర్హులకు న్యాయం చేయాలని బిజెపి నాయకులు అనిల్ కుమార్ డిమాండ్



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఏప్రిల్ 19) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ లో శుక్రవారం గాలివాన బీభత్సం సృష్టించింది. మున్సిపాలిటీ పరిధిలోని కోహెడ, ఉమర్ ఖాన్ గూడ లో అనేక చెట్లు రోడ్లపై నేలకొరిగాయి. అదే విధంగా పలువురి ఇండ్ల పైకప్పులు చెల్లచెదురుగా పడిపోయాయి. గాలివానతో కురిసిన భారీ వర్షానికి గ్రామస్థులు భయభ్రాంతులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న స్థానిక బీజేపీ సీనియర్ నాయకులు కరాడి అనీల్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించి వారికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అనీల్ కుమార్ మాట్లాడుతూ నిరాశ్రయులైన బాధిత కుటుంబాలకు వెంటనే ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళు, డబుల్ బెడురూమ్ ఇళ్ళు మంజూరు చేయాలని కోరారు. ఇంటి పై కప్పులు కూలిపోయిన అర్హులకు 5 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బండారు శ్రీశైలం, పండుగల రాము,పుట్టల దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.





# కుడి చెరువులో ప్రహరీ నిర్మాణం

◆ పట్టించుకోని రెవెన్యూ అధికారులు

◆ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19) :**
అంగ బలం, అర్థ బలం ఉంటే ఏమైనా చేయొచ్చనే నిబంధనలకు రెవెన్యూ అధికారులు వత్తాసు పలకడంతో ప్రభుత్వ భూములలో, చెరువులలో, బఫర్ జోన్ లలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న పట్టించుకునే నాథుడే లేడనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా లాంటి వ్యవస్థను తీసుకువచ్చినా మమ్మల్ని ఎవరు ఏం చేస్తారు అనే విధంగా అక్రమార్కులు తయారయ్యారు. దీనికి మేడ్చల్ మండల పరిధిలోని డబిల్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణమే నిదర్శనంగా నిలుస్తుందని చెప్పవచ్చు. పూర్తి వివరాల ప్రకారం మండలంలోని డబిల్ పూర్ గ్రామంలో గల కుడి చెరువు సుమారు 34 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. చెరువు సమీపంలో ఉన్న 66 సర్వే నెంబర్ లో ఓ వ్యక్తికి ఆరు ఎకరాలు స్థలం ఉంది. ఆ స్థలంలో నిర్మాణానికి సదరు భూ యజమాని 2021లో నీటిపారుదల శాఖ అధికారులను అనుమతులు కోరుతూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నాడు. ఆ అధికారులు ఇచ్చిన అనుమతులతో యజమాని ఫామ్ హౌస్ నిర్మాణాన్ని చేపట్టాడు. భవన నిర్మాణం నిబంధన ప్రకారమే నిర్మించినప్పటికీ



Statement showing the details of Revenue Survey numbers falling in the FTL area and Buffer Of Kudi Cheruvu Lake of Dabilpur Village in Medchal Mandal of Medchal-Malkajgiri District. Lake

Survey no's falling in the FTL area/ Buffer zone as per the Revenue records and village map.

| Survey No. | Extent in Acres. | Ownership as per Revenue Records. In case of Govt. land, Please mention "Govt." |
|---|---|---|
| 2 | 3 | 4 |
| 61/P<br>64/1<br>64/2<br>64/3<br>65<br>88<br>89<br>86<br>87 | 19-00<br>5-08<br>1-21<br>4-12<br>2-31<br>0-02<br>0-02<br>1-00<br>0-05 | Kudi Cheruvu Sarkari<br>Patta<br>Patta<br>Patta<br>Patta<br>Patta<br>Patta<br>Patta<br>Patta |
| 61<br>89<br>88<br>87<br>86<br>85<br>65<br>64/2<br>64/1<br>62/P | 0-22<br>2-03<br>0-17<br>0-28<br>1-30<br>0-18<br>1-22<br>1-22<br>0-23<br>0-02 | Kudi Cheruvu<br>Patta<br>Patta<br>Patta<br>Patta<br>Patta<br>Patta<br>Patta<br>Patta |

ABSTRACT

Area: 34-24
nd: 19-22
d: 15-02

Total Buffer Zone Area: 9-27
Govt. Land: 0-22

ప్రహరీని మాత్రం చెరువు బఫర్లో నిర్మిస్తున్నారు. బఫర్ జోన్ విషయాన్ని గుర్తించిన పలువురు గ్రామ కార్యదర్శితో పాటు నీటిపారుదల శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు ప్రకారం ప్రహరీ నిర్మాణం బఫర్ జోన్ లో ఉన్నట్టు అధికారులు నిర్ధారించారు. సదరు యజమాని అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాన్ని నిలిపివేయాలని నోటీసులు జారీ చేశారు. ఇదిలా ఉంటే సంబంధిత శాఖ అధికారులు ఫిర్యాదులు స్వీకరించి నోటీసులు జారీ చేసి, చేతులు దులుపుకున్నారన్న ఆరోపణలు వెల్లువెతుతున్నాయి. బఫర్ జోన్ లో వర్షపు నీరు వెళ్లే కల్వర్టుకు అడ్డుగా ప్రహరీ నిర్మాణం చేస్తున్నారు. ఈ నిర్మాణం పూర్తయితే కుడి చెరువులోకి నీరు రాకుండా పోతుంది అని డబిల్ పూర్ గ్రామస్తులు తెలిపారు. వెంటనే ప్రహరీ నిర్మాణాన్ని నిలిపివేసి అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుడు జిల్లా కలెక్టర్ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశాడు. గ్రామపంచాయతీ కార్యదర్శి సదరు అక్రమంగా ప్రహరీ గోడను నిర్మిస్తున్న వ్యక్తితో కుమ్మక్కై ఇలాంటి చర్యలు తీసుకోవడం లేదని కలెక్టర్ కి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికైనా వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఇచ్చిన



ఫిర్యాదులో కోరారు.







## ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల ఎంపిక పై అవగాహన కార్యక్రమం.......

**శామీర్ పేట,మేజర్ న్యూస్(ఏప్రిల్19)**



అవగహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ గీతా రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల ఎంపిక పై శనివారం ఎంపిడివో గీతా రెడ్డి ఆధ్వర్యంలో మూడు చింతలపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలో గల 12 గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి లకు అవగహన కల్పించారు . ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ.... ప్రతి గ్రామంలో లబ్ధిదారులుగా అర్హులైన వారిని గుర్తించి ప్రక్రియ పారదర్శక చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. లబ్ధిదారుల ఎంపికకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మంగతయారు, ఇందిరమ్మ హౌసింగ్ బోర్డు డీఈ బలవంత రావు, ఏఈ అల్లాజి, పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల నిరసన

**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19) :**



గ్రామ పంచాయతీ కార్మికులు తమ పెండింగ్ జీతాల విడుదల కోసం శనివారం డబిల్ పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు కూర్చుని నిరసన తెలిపారు. గ్రామ పంచాయతీ కార్మికులకు గత నాలుగు నుండి ఐదు నెలల వరకు జీతాలు అందలేదని తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీర్లపల్లి భాగ్య రెడ్డి మాట్లాడుతూ.. పని నిర్వహణకు అవసరమైన నిత్యావసర సామగ్రి, సబ్బులు, నూనెలు, ఇనుప సామగ్రి కూడా అందించబడడం లేదని తెలిపారు. ఈ పరిస్థితి పంచాయతీ కార్మికుల జీవనాన్ని దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ జీతాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరసనలో పాల్గొన్న కార్మికులు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట కూర్చొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మల్లేష్, ఆంజనేయులు, యాదయ్య, నర్సింహా, ముత్యాలు, విజయ, బద్దమ్మ, లక్ష్మీలు పాల్గొన్నారు.

# తవేరా వాహనం బోల్తా...ఒకరి మృతి...

◆ 12 మందికి గాయాలు,

◆ పరిగి మున్సిపల్ మల్కాపూర్ గేట్ దగ్గర ప్రమాదం....

**పరిగి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19).**



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గున్నమ్మ.



ప్రమాదంలో గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు.

దైవ దర్శనానికి వెళ్తూ ఒక స్కూటిని తప్పించబోయి మరోస్కూటిని ఢీకోట్టిన తవేరా వాహనం ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో 12 మందికి గాయాలయైన సంఘటన శనివారం పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే పూడూరు మండలం చెంచుపల్లి గ్రామానికి చెందిన తిరుమలయ్య కుటుంబం మనువడి పుట్టివెనుకలు తీసేందుకు హన్వడ మండలం గొండ్యాల గ్రామంలోని తిరుమల దేవుడి దగ్గరకు తవేరా



ప్రమాదంలో గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు.

వాహనంలో వెళ్తుండగా పరిగి మునిసిపల్ శివారులోని సయ్యద్ మల్కాపూర్ గేట్ దగ్గర ఎదురుగా వస్తున్న స్కూటికి తప్పించబోయి మరో స్కూటిని ఢీకోట్టి కొట్టింది. దీంతో స్కూటీపై ఉన్న పరిగి మండలం సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన ఈడ్డి గున్నమ్మ(60), శ్రీనివాస్లకు తీవ్ర గాయాలు కాగా వికారాబాద్ లోని చికిత్స పొందుతూ గున్నమ్మ మృతి చెందింది. తవేరా పల్టీకోట్టడంలో అందులో ఉన్న తిరుమలయ్య, వైష్ణవ్, ప్రవలిక, శివమణి, ఎల్లమ్మ, అంజమ్మ, ప్రసాద్. పి.ఎల్లమ్మ, ఎం.ఎల్లమ్మలకు గాయాలు అయ్యాయి. వీరిని 108 అంబులెన్స్ లో పరిగి ప్రభుత్వ అస్పత్రికి తరలించారు. చికిత్స అనంతరం స్వగ్రామానికి వెళ్లారు. ఈ ఘటనపై పరిగి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.